విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
తెలుగు దినపత్రిక
RNI / APTEL/2015/64956


టీవీ రిపోర్టర్లు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
A.P VISION TV
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 07-06-2025 | సంపుటి : 11 | సంచిక : 133 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# చీనాబ్ బ్రిడ్జితో కాశ్మీర్‌లో కొత్త శకం

## ప్రధాని మోడీని అభినందించిన చంద్రబాబు



అమరావతి,జూన్ 6: ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చీనాబ్ రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా కొత్త రైల్వే బ్రిడ్జ్ నిర్మాణంపై ప్రధానికి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రధాని నాయకత్వంలో కొత్త దశ మొదలైందని.. చీనాబ్ రైలు వంతెన ప్రపంచంలోనే ఎత్తైనదంటూ ముఖ్యమంత్రి కొనియాడారు. జమ్మూకాశ్మీర్ అభివృద్ధిలో నూతన అధ్యాయం, ప్రధాని మోడీ నాయకత్వం లో కొత్త దశ మొదలైంది. క్లిష్టమైన భౌగోళిక పరిస్థితుల్లో నిర్మించబడిన అద్భుత నిర్మాణ శైలికి నిదర్శనంగా ఈ కట్టడం నిలుస్తుంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు వంతెన.. చీనాబ్ రైలు వంతెన. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు ఆర్చ్ వంతెనగా గుర్తింపు. భారతదేశంలోనే తొలి కేబుల్-స్టేయిడ్ రైలు వంతెన. అంజి బ్రిడ్జ్ భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేయిడ్ రైలు వంతెనగా నిలుస్తుంది. ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఏ కాలాని-కై-నా అనుకూలమైన రవాణా వ్యవస్థతో వందే భారత్ రైలు.. మాతా వైష్ణవి దేవి కట్రా - శ్రీనగర్ మధ్య నడవనుంది. ఈ నిర్మాణాలు దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయి' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం

## శుభాకాంక్షలు తెలిపిన బాబు, లోకేశ్
## విజయవాడలో కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

అమరావతి,జూన్ 6: ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల్లోకి ఉదయం విడతలో 9 గంటల వరకు అభ్యర్థులను అనుమతించారు. 9.30 నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ ఉండను ంది. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఏపీలో 137, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో 17 పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేశారు.మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించారు. మధ్యాహ్నం విడతలో 2 గంటలకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమచారు. 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహి ంచనున్నారు. మరోవైపు డీఎస్సీ అభ్యర్థులందరికీ సీఎం చంద్రబాబు,



మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. మెగా డీఎస్సీలో భాగంగా తొలిరోజు శుక్రవారం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1లో విద్యార్థులు హాజరయ్యారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నగరంలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ప్రశాంత వాతావరణంలో అభ్యర్థులు పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ పరీక్షలు రాసేందుకు నగరంలో దాదాపు 30 వేల మందికి ఏర్పాట్లు చేశామని, జిల్లా పరిధిలోని పది పరీక్షా కేంద్రాలకు ప్రత్యేకంగా అధికారులను నియమించామని వెల్లడించారు. తాగునీటి సౌకర్యం, వైద్య శిబిరం, నీడ సౌకర్యం వంటివాటిని ఏర్పాటు- చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా ప్రత్యేక బృందాలతో డెస్క్‌టాప్, పవర్ బ్యాకప్ వంటివాటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసు శాఖ భాగస్వామ్యంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు

# భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే పహల్గామ్ దాడి లక్ష్యం

జమ్మూకాశ్మీర్: ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు



అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, దేశ ప్రజల ఐక్యత ఈ దాడులను తిప్పికొట్టాయని వెల్లడించారు. పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదన్నారు. ఈ దాడి భారతదేశంలో అల్లర్లు రెచ్చగొట్టి, శాంతిని అస్థిరపరచాలనే లక్ష్యంతో జరిగిన వ్యూహాత్మక చర్య అని మోదీ వ్యాఖ్యానించారు.చీనాబ్ వంతెనను పరిశీలించిన ప్రధాని మోదీ దాన్ని నిర్మించిన కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత, అదే ట్రాక్‌పై నిర్మించిన అంజి వంతెననూ ఆయన ప్రారంభించారు. దేశంలో కేబుల్ స్టేడ్ టెక్నాలజీపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇది. ఈ చారిత్రాత్మక వంతెన కాశ్మీర్ లోయను మొత్తం భారతదేశంతో అనుసంధానించడమే కాకుండా, ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. దీంతోపాటు కాట్రా, శ్రీనగర్‌లను కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

# పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవు..

అమరావతి: పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవని, కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని ఏపీ విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతిలో



మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమ తో పాటు తెలంగాణ (లోని పలు ప్రాంతాల్లో గ్రామీణులకు సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతోనూ, సంబంధిత ఉన్నతాధికారులతోనూ, సంస్థలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.విద్య, వైద్య, విజ్ఞాన, ఉపాధి వికాస రంగాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మంత్రి లో?కేష్ తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలతోపాటు తెలంగాణలోని మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో ఈ సంస్థ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సేవలు అమలవుతున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలోని బత్తులపల్లి, అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, కణేకల్లు ప్రాంతాల్లో 600కుపైగా పడకలతో మూడు ఆసుపత్రులను ఆర్డీటీ నిర్వహిస్తోందన్నారు. ఏటా 8.5 లక్షల మంది అవుట్‌పేషెంట్లు, 60 వేలకుపైగా ఇన్‌పేషెంట్లకు సేవలు అందున్నాయన్నారు. కరోనా సమయంలో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిని కొవిడ్ సెంటర్‌గా మార్చగా.. పది వేల మందికి చికిత్స అందిందని గుర్తు చేశారు. అలాగే మూగ, చెవిటి, మానసిక వికలాంగులైన విద్యార్థులకు అనంతపురంలో మూడు ప్రాథమిక, రెండు ఉన్నత పాఠశాలలను ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

# ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు మరో అగ్రనేత హతం

రాయ్‌పూర్, జూన్ 06: ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా రెండో రోజూ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మరో కీలక నేత మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మృతిచెందారు. ఆడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. భాస్కర్ కేంద్ర కమిటీతోపాటు రాష్ట్ర కమిటీకి కార్యదర్శిగా పని చేస్తున్నారు. అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర కమిటీ స్థాయికి భాస్కర్ ఎదిగారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల రిక్రూట్‌మెంట్‌లో ఆయన కీలక పాత్ర పోషించారు. అతడి తలపై రూ.25లక్షల రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్ జరిగిన ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. కాగా మావోలు, భద్రతా దళాల మధ్య ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి.గురువారం నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు నిఘావర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఈ ప్రాంతంలో భద్రతా బలగాలు, పోలీసులు కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని మావోయిస్టులు పసిగట్టారు. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. దీంతో వారు ఎదురుకాల్పులకు దిగారు.

# బాల కార్మికులను గుర్తించాలి

## అలాంటి వారు ఉంటే విముక్తి చేయాలి
## పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విజయవాడ,జూన్ 6: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్ చాంబర్లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జిల్లా టాస్క్ పోర్స్ కమిటీ- సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు కార్మిక, పోలీస్, స్వచ్ఛంద సంస్థలు ,రెవెన్యూ, శాఖల అధికారులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల, కౌమార కార్మిక నిషేధం, నియంత్రణ చట్టం మేరకు 14 సంవత్సరాల లోపు బాలలను, 14 నుంచి 18 ఏళ్ల లోపు వయస్సు వారిని ప్రమాదకర పనుల్లో పెట్టడం నేరమన్నారు. బాలల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

# కాశ్మీర్‌లో మరో అద్భుతం ఆవిష్కరణ

## చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
## రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
## ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
## శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు

శ్రీనగర్,జూన్6:ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు.శుక్రవరాం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉ



న్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు..

# కస్టడీకి కాకాణి.. జైలులోనే వైద్య పరీక్షలు

నెల్లూరు, జూన్ 6: క్వార్ట్జ్ అక్రమాల కేసులో జిల్లాలో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఉదయం సీఐ సుబ్బారావు జిల్లా జైలుకు వెళ్లారు. జైలులోనే కాకాణికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మాజీ మంత్రిని కస్టడీలోకి తీసుకుంటున్న నేపథ్యంలో జైలు వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కాకాణిని జైలు నుంచి కృష్ణపట్నం పోర్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది. నేటి నుంచి మూడు రోజుల పాటు అంటే ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కస్టడీ కొనసాగనుంది.అక్రమ క్వార్ట్జ్ తవ్వకాలు, భారీగా పేలుడు పదార్థాల వినియోగం, అట్రాసిటీ కేసులో కాకాణి ఏ4గా ఉన్నారు. ఈ కేసులో మరింత సమాచారం తెలుసుకునేందుకు కాకాణిని కస్టడీలోకి ఇవ్వాల్సిందిగా నెల్లూరు



కోర్టులో పోలీసులు పిటిషన్ వేశారు. దీంతో కాకాణిని మూడు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. అయితే న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని కోర్టు షరతు విధించింది.క్వార్ట్జ్ అక్రమాలపై కేసు నమోదు అయిన తర్వాత దాదాపు రెండు నెలల పాటు పోలీసులకు చిక్కకుక్కుండా కాకాణి తప్పించుకుని తిరిగారు. ఈ క్రమంలో ఇటీవల బెంగళూరు శివారులో మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే విచారణ సమయంలో కూడా పోలీసులకు ఏమాత్రం సహకరించలేదు కాకాణి. ఈ కేసులో సాక్షులు చెప్పిన విషయాలను కాకాణి ముందు ఉంచి ప్రశ్నించినప్పటికీ తనకు తెలియదు, సంబంధం లేదు అంటూ సమాధానాలు ఇస్తూ పోలీసుల విచారణకు సహకరించలేదు.

# సంపాదకీయం

శనివారం 07-06-2025

## మితిమీరిన ఉత్సాహం తగ్గాలి

తొక్కిసలాటతో తప్పెవరిది? జనం ఇంతగా ఎగబడుతున్నారేంటి? చదరపు మీటరుకు ఏడుగురు కన్నా ఎక్కువ మంది ఉంటే పరిస్థితి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. పుష్ప 2 రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందగా... ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ కోలుకోలేదు. ఇక వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతిలో తొక్కిసలాట జరిగి టీటీడీ చరిత్రలోనే అతి భారీ ప్రాణ నష్టం సంభవించింది. ఆరుగురు ఏకంగా వైకుంఠం చేరుకున్నారు. ఇక మహా కుంభమేళాలో కూడా సరిగ్గా ఇలాంటి తొక్కిసలాటల్లోనే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. ఇప్పుడు చూస్తే ఆర్సీబీ గెలిచిందన్న సంతోషంలో బెంగళూరు చిన్నసామి స్టేడియంలో విజయోత్సవాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది వరకూ గాయ పడ్డారు. ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్లకు ప్రభుత్వం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇది కేవలం 30 నలభై వేల మంది మాత్రమే పట్టేంత చిన్న స్టేడియం. లక్షలాది మంది రావడంతో అంతా రసాబాస అయిపోయింది. చిన్నబిడ్డ నలిగిపోవడంతో పాటు ఒకరికి కత్తిపోట్లంటే పరిస్థితేంటో ఊహించుకోవచ్చు. ఇప్పుడున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. ఎందుకంటే ఇప్పుడు అంతగా ఎగబడాల్సిన అవసరమే లేదు. నిజానికి ఐపీఎల్ అన్నది చాలా చాలా చిన్న విషయం. ఎందుకంటే అది ఏం పెద్ద ట్రోఫీ కాదు. కాకుంటే ఇక్కడ కన్నడ జనం ఎన్నో ఎదురు చూపుల తర్వాత వచ్చిన కప్పు కావడం.. కోహ్లీ ఫ్యాన్స్ కి ఇదొక పండగ రోజే కాదనడం లేదు. కానీ ఇలాంటి ప్రాతాలకు వెళ్లడంలో ప్రజలదే తప్పనుకోవాలి. గతంలో తమ అభిమాన నాయకుడ్ని కావచ్చు, క్రికెటర్ని కావచ్చు దగ్గర్నుంచి చూసే ఛాన్స్ ఉండక పోయేది. అదే ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు వచ్చేశాయ్. ఇంట్లో కూడా పెద్ద ఎత్తున బుల్లి తెరలు పెట్టుకుని. డైరెక్ట్ లైవ్ ఎక్స్ పీరియన్స్ ట్రై చేయొచ్చు. పుష్ప 2 విషయమే తీసుకుంటే ఇప్పుడున్న పైరసీ ఓటీటీ మానియాలో అంతగా సినిమా చూడ్డానికి ఎగబడ్డమేంటి? అది కూడా ప్రీమియర్ షో చూడ్డానికి పోటీపడ్డం ముమ్మాటికీ తప్పే. ఇందులో ఆ కుటుంబం తప్పే ఎక్కువ అని భావించాల్సి ఉంటుంది. ఇక తిరుమలలో ఇదే వైకుంఠ ద్వారా దర్శనానికి పది రోజుల పాటు అవకాశముంటుంది. ఎప్పుడైనా వెళ్లొచ్చు. కానీ జనం ఎగబడ్డంతో అక్కడా పరిస్థితి అదుపుతప్పింది. ఇప్పుడు టీటీడీ ఎన్నేసి లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చినా.. పోయిన వారి ప్రాణాలు తిరిగొస్తాయా? అయిన వారిని పోగొట్టుకున్న కుటుంబాల వెత తీరుతుందా? ఇక కుంభమేళా పరిస్థితి కూడా అంతే.. అదే పనిగా పర్వదినాలపుడు వెళ్లడం సరి కాదు. కానీ జనం ఎగబడి భారీ ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో.. ఢిల్లీ రైల్వే స్టేషన్లో కూడా తోపులాట జరిగి జనం మృతి చెందారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. అంత పిచ్చి చాదస్తమేంటి? మహా కుంభమేళాకు వెళ్లని వాళ్లు బతికి ఉంటే వెళ్లిన వాళ్లు చనిపోవడాన్ని ఏమని అర్థం చేసుకోవాలి???ఇప్పుడు చూస్తే చిన్నస్వామి స్టేడియం విషయం. అంతగా ఎగబడ్డంలో పబ్లిక్ దే తప్పుగా భావించాలి. ఇప్పటి రోజుల్లో పది మంది గుమిగూడే చోటకు వెళ్లడంలో వారి వారిదే తప్పు అవుతుంది. అంతగా ఎగబడాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడా 11 మంది మృతుల్లో ఎందరు తల్లిదండ్రుల ఆశాజ్యోతులైన కుర్రాళు ంటారు? వారిని కోల్పోయిన ఆ పేరెంట్స్ కడుపుకోత ఎంతిచ్చి రుణం తీర్చుకోగలం. ఇలాంటి మానసిక స్థితి పూర్తిగా తప్పు. ఇదే కోహ్లీ తనను చూడ్డానికి జనం రావాలనుకుంటాడు, కానీ ఇలా ఎవర్నో చూడ్డానికి ఎగబడడు. కోహ్లీని చూస్తే ఏమొస్తుంది? తన కోసం జనం చచ్చేంతగా ఎగబడ్డాడని అతడనుకోవడం మినహా మరేదైనా లాభం ఉంటుందా? అతడి సంగతి అలా ఉంచితే ఇపుడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల కడుపుకోత తీర్చేవారెవరు? ఈ దిశగా వీరంతా ఎందుకు ఆలోచించడం లేదు!!!ఒక్కోసారి క్రౌడ్ ఎగబడితే అక్కడున్న పోలీస్ సపోర్ట్ కూడా సరిపోదు. ఇక్కడే కాదు ఎక్కడైనా సరే పోలీసు సిబ్బంది ఎంత మంది జనం ఉన్నారో అంత మందికి సరిపడా ఉండరు. ఇలా ఎగబడితే వాళ్లు కూడా చేతులెత్తేయడం ఖాయం. ఏదైనా ఒక కార్యక్రమానికి ప్రజలు ఎంత మంది హాజరవుతారన్న అంచనా లేకపోవడం, దానికి తగ్గట్టు నిర్వాహకులు లేదా అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం ఈ తొక్కిసలాట మరణాలకు కారణం అవుతున్నాయి. అంచనాకు మించి జనాలు వస్తే వారు రావడానికి, వెళ్లడానికి తగిన ద్వారాలు ఏర్పాటు చేయలేకపోవడం, క్యూ పద్ధతిని అమలు చేయడంలో విఫలం కావడం, పోలీసుల నియంత్రణా లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ఒక ఉత్సవం లేదా సభ జరిగినప్పుడు టపాసులు పేలడం దగ్గర నుంచి ఏదైనా పెద్ద శబ్దాలు వస్తే అక్కడ గుమికూడిన ప్రజల్లో భయాందోళనలు కలుగుతుంటాయి. అదే సమయంలో ఏదైనా వదంతి వ్యాప్తి చెందితే ప్రజలు ఒక్కసారిగా భయంతో పరుగులు తీయడం జరుగుతుంది. అలాంటి అవాంఛనీయ కదలికలు తొక్కిసలాటకు కారణమవుతున్నాయి. చాలా సందర్భాల్లో ఈ వదంతుల కారణంగా భయపడి పరుగులు తీయడం ద్వారా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదు అవుతున్నాయి. ఏదైనా సభకు లేదా ఉత్సవాలు, జాతరలకు లక్షలాదిగా తరలి వచ్చే ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో నిర్వాహకులు తప్పులు చేస్తుంటారు. బలహీనమైన బారికేడ్లు ఏర్పాటు చేయడం, సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించకపోవడం, నాణ్యత లేని తాత్కాలిక నిర్మాణాలు చేయడం వల్ల అవి కూలడం వంటి ఘటనల వల్ల కూడా తొక్కిసలాటలు జరుగుతున్నాయి. నిజానికి బెంగళూరు పోలీసులు చాలా చాలా స్ట్రిక్ట్. స్పీడ్ లిమిట్ పెరిగితే వేగంగా దూసుకెళ్తున్న బండ్ల మీద లాఠీలు విసురుతారు. అలాంటి పోలీసుల వల్ల కూడా ఈ తొక్కిసలాట కంట్రోల్ కాలేదంటే పరిస్థితి ఊహించుకోవచ్చు.

# పీక్ అవర్స్ లో మిక్సీలు, మోటర్లు వద్దు...

హైదరాబాద్, జూన్ 6, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ ఆదా ప్రాముఖ్యతను వివరించారు. ఇది పర్యావరణానికి మేలు చేస్తుందని.. బొగ్గు వాడకం, కార్బన్ ఉద్గారాలు తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఎల్ఈడీ లైట్లు, అన్ ప్లగ్ చేయడం ద్వారా ఫాంటమ్ పవర్ తగ్గించవచ్చన్నారు. ఏసీలను 24-26శీఅలో, బీఈఈ రేటింగ్ ఉపకరణాలను వాడాలని సూచించారు. పీక్ అవర్స్‌లో భారీ విద్యుత్ వాడకం తగ్గించి.. సౌర శక్తిని ప్రోత్సహించాలన్నారు. విద్యుత్ ఆదా వల్ల బిల్లులు తగ్గి, కాలుష్యం తగ్గి, సుస్థిర భవిష్యత్తుకు బాట పడుతుందన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో విద్యుత్ వినియోగం అనివార్యం. అయితే.. దానిని విచక్షణారహితంగా వాడటం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ కీలక సందేశాన్నిచ్చారు. విద్యుత్ ఆదా చేయడం కేవలం బిల్లులు తగ్గించుకోవడం మాత్రమే కాదని, అది పర్యావరణానికి మేలు చేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో దృష్టి సారించి, తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తికి ప్రధానంగా బొగ్గు వినియోగిస్తుంటాం. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా బొగ్గు వాడకం తగ్గి, తద్వారా వాతావరణంలోకి వెలువడే కార్బన్ ఉద్గారాల విడుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది వాతావరణ మార్పులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడీ లైట్లను వాడాలని ముషారఫ్ ఫరూఖీ సూచించారు. ఎల్ఈడీలు 75 నుంచి 80 శాతం వరకు తక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయని తెలిపారు. మొబైల్ ఛార్జర్లు, టీవీలు, మైక్రోవేవ్‌లు, ఇస్త్రీ పెట్టెలు, వాషింగ్ మెషీన్లు, కంప్యూటర్లు వంటి విద్యుత్ ఉపకరణాలు ఉపయోగంలో లేనప్పుడు వాటిని అన్ ప్లగ్ చేయాలని సూచించారు. ఎందుకంటే.. ప్లగ్‌లు పెట్టి ఆన్‌లో ఉంచితే విద్యుత్ ప్రవాహం కొనసాగుతుందని.. దీన్నే 'ఫాంటమ్ పవర్' లేదా 'వ్యాంపైర్ ఎనర్జీ' అని అంటారని వివరించారు. ఏసీలను 24 నుంచి 26 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలోనే వాడాలని.. ఇది విద్యుత్ పొదుపుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలను కొనుగోలు చేసేటప్పుడు ఫైవ్-స్టార్ లేదా హై-స్టార్ రేటింగ్ ఉన్న బీఈఈ (బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ) ఉపకరణాలను ఎంచుకోవాలని సలహా ఇచ్చారు. సంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సోలార్ వాటర్ హీటర్లు లేదా రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరమని అన్నారు. పగటిపూట సహజ కాంతి, గాలి ప్రసరణ (వెంటిలేషన్)ను సరిగ్గా ఉపయోగించుకోవడం ద్వారా లైట్లు, ఫ్యాన్‌ల అవసరం తగ్గుతుందని సూచించారు. మోటార్లు, మిక్సీలు, గ్రైండర్లు వంటి అధిక విద్యుత్ వినియోగించే ఉపకరణాలను పీక్ అవర్స్‌లో (ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు) వినియోగించొద్దని ఆయన తెలిపారు. ఈ సమయాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా పూర్తి సామర్థ్యంతో జరగక.. అదనంగా విద్యుత్ అవసరమవుతుందని వివరించారు. మైక్రో ఓవెన్‌ను తరచుగా తెరవొద్దని.. ఒకసారి తెరిస్తే ఓవెన్ నుంచి 250 డిగ్రీల వేడి వృథా అవుతుందని పేర్కొన్నారు.

వార్మ్ స్విచ్ ఉన్న రైస్ కుక్కర్‌ను వాడితే 30 శాతం విద్యుత్ ఆదా అవుతుందని సూచించారు. విద్యుత్ ఆదా చేయడం వల్ల వ్యక్తిగతంగా విద్యుత్ బిల్లులు తగ్గుతాయి. తద్వారా కుటుంబ ఆర్థిక భారం తగ్గుతుంది. సామూహికంగా చూస్తే.. ఇది జాతీయ ఇంధన భద్రతకు దోహదపడుతుంది. విద్యుత్ ఉత్పత్తికి వాడే బొగ్గు తగ్గుతుంది కాబట్టి.. పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ తగ్గడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఇది సుస్థిర అభివృద్ధికి.. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి మార్గం సుగమం చేస్తుంది. ప్రతి చిన్న పొదుపు కూడా ఒక పెద్ద మార్పునకు నాంది పలుకుతుందని గుర్తుంచుకోవాలి

# ఇసుక అక్రమ రవాణా ఆగేనా



ఖమ్మం, జూన్ 6, అనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పేరుతో మరికొందరు పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. బూర్గంపాడు మండలంలో ప్రవహించే గోదావరి,కిన్నెరసాని వాగు నుంచి నిర్విరామంగా ఇసుక దోపిడీ జరుగుతోంది. ఈ గోదావరి, కిన్నెరసాని వాగుల నుంచి మండలంలోని పలు ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా ఇసుక దందా మూ డు 'పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతోం ది. అధికార పార్టీకి చెందిన నాయకులే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా మొదలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. గోదావరి, కిన్నెరసాని వాగు నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ స్థాయిలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇసుక రవాణాలో భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బూ ర్గంపాడు మండలంలో ఇసుక అక్ర మ రవాణాను ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. పర్మిషన్ లేకున్నా ఇసుక ను తరలిస్తున్నారని ప్రశ్నిస్తే, అధికారుల అం డదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతు న్న సందర్భాలు ఉన్నాయని ఆయా గ్రామా ల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా మైనింగ్,రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టపగలే అతివే గంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భ యాందోళనకు గురవుతున్నారు. ఇసుక దం దాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహటంగానే చర్చించుకుంటున్నారు. బూర్గంపాడు మండలంలోని కిన్నెరసాని వాగు ఆనుకుని ప్రవహించే ఉప్పసాక,పినపాక పట్టి నగర్, బుడ్డగూడెం,సోంపల్లి, గోదావరి పరీవాహక ప్రాంతాలైనా ఇరవెండి,సారపాక, తాళ్ళగొమ్మూరు, రెడ్డిపాలెం గొమ్మూ రు గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. పోలీసులు,అధికారులు ఎవరైనా అడిగితే తెచ్చుకున్న అనుమతులు చూపుతున్నారు. అనుమతులు పొందిన ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉదయం 9:30 గంటల నుంచి సా యంత్రం 5:30 గంటల వరకే రవాణా చేయాల్సి ఉంది. కానీ ఉదయం 7 గంటల నుంచే రవాణా మొదలవుతోంది. ఎన్ని ట్రాక్టర్లు తీసుకెళ్తున్నారు? ఎక్కడికి చేరవేస్తున్నారన్న దీనిపై అధికారుల నిఘా కరవైంది. దీంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయింది. అనుమతుల పేరుతో టిప్పర్లలో ఇసుక రవాణా ఒక ఎత్తయితే.. ఎలాంటి అనుమతులు లేకుండానే వాగుల్లో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శిరీష అన్నారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఇసుక కూపన్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.

# రద్దీగా రేషన్ షాపులు



మహబూబ్ నగర్, జూన్ 6, సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేద ప్రజలు బారులు తీరారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూనిట్ కు ఐదు కిలోల చొప్పున, మూడు నెలలకు 15 కిలోలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు ఒక్కో యూనిట్ కు ఒక కిలో చొప్పున కలిపి ఈనెల ఒకటి నుండి లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సన్న బియ్యం ఇస్తుండడంతో మూడు నెలల రేషన్ కోటా బియ్యం కోసం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరుతున్నారు. దొడ్డు బియ్యానికి బదులు ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇస్తుండడంతో రేషన్ కార్డు దారుల్లో 90 శాతానికి పైగా తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకెళ్తున్నారు. ఫలితంగా రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం స్టాక్ ఉండడం లేదు. పూర్తిగా ఉచితంగా అందులో సన్నబియ్యం ఇస్తుండడంతో పేదలంతా బియ్యం తీసుకెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యానికి తోడు, కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యం ఇవ్వడానికి నిర్ణయించడంతో పేదలు రేషన్ బియ్యం షాపులకు పరుగులు పెడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా రేషన్ షాపుల ముందు లబ్ధిదారులు బియ్యం కోసం బారులు తీరుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో రేషన్ కార్డు దారులకు ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, గార్ల, మరిపెడ, కొత్తగూడా మండల స్థాయి బియ్యం స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు నిరంతరాయంగా లారీలు, ట్రాక్టర్ల ద్వారా బియ్యం రవాణా చేస్తున్నారు. జిల్లాలో 2 లక్షల 43 వేలకు పైగా రేషన్ కార్డులు ఉండగా, ప్రతినెల 4,805 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతుండగా, ఈసారి జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి ఒకేసారి మూడు నెలల బియ్యం 14,415 మెట్రిక్ టన్నులు అవసరం కావడంతో, రైస్ మిల్లుల నుంచి సీఎంఆర్ కింద సేకరించి స్టేజ్ 1 గోదాము నుంచి స్టేజ్ 2 మండల స్థాయి స్టాక్ పాయింట్లకు పంపి అక్కడి నుంచి రేషన్ డీలర్లకు నేరుగా లారీల ద్వారా సరఫరా చేస్తున్నారు

# ఎమ్మార్పీఎస్ బలోపేతమునకు కృషి చేస్తాం!

**ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేతలు జి. ఆనంద్ చైతన్య మాదిగ, గంజహళ్ళి మహా దేవ్ మాదిగలు వెల్లడి.**

కర్నూలు(విజయ సారథి): మహాజన సోషలిస్టు పార్టీ అధినేత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు నగరంలో కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం రాజు విహార్ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనం నందు జరిగింది. ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశానికి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిల్లా ఇన్చార్జులు అయిన పులికుంట్ల గోపి మాదిగ, దుమ్ము చిన్న మాదిగ, మరియు ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు యు.ప్రదీప్ కుమార్ మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గము నుండి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహాదేవ మాదిగలు పాల్గొని ఎమ్మార్పీఎస్ పునర్నిర్మాణంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రతి పల్లెలో ఎమ్మార్పీఎస్ కమిటీలను, మహాజన సోషలిస్టు పార్టీ కమిటీలను నియమించి బలోపేతమునకు కృషి చేస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు నందవరం మండలం నాయకులు బూదూరు ప్రకాశం మాదిగ,ఎమ్మిగనూరు మండల నాయకులు చిన్నన్న మాదిగ, గోనెగండ్ల మండల నాయకులు జి. మునిస్వామి మాదిగ, అల్వాల గాడిబండ చిన్న నరసన్న మాదిగ, హెచ్. కైరవాడి దస్తగిరి మాదిగ, కెనగేష్ మాదిగ, ఏ. రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి ఏడాది జూన్ 07న ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టి" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.. "ఆహార భద్రత ప్రతి ఒక్కరి వ్యాపారం" అనే థీమ్‌గా తీసుకుని ప్రచార కార్యక్రమాలు చేపట్టడమే కాక ఆహార భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం దాని కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ప్రైవేట్ రంగం, పౌర సమాజం, యూఎన్ సంస్థలు, ప్రజలు దీని కోసం పలు చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తోంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలి వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఉంది.

# పెళ్లికి ముందు సెక్స్... 100 కొరడా దెబ్బల శిక్ష

జకర్తా, జూన్ 6, సహజీవనమే ఇప్పటి ప్రపంచంలో కామన్ అయిపోతోంది. అలాంటిది పెళ్లి నిశ్చయమయ్యాక శృంగారం చేస్తే శిక్షలు వేస్తారా ?. ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. వేస్తారు. ఈ ఇండొనేషియా జంట శిక్షలు అ?భవించింది కూడా. ఇండోనేషియాలోని అసెహ్ ప్రావిన్స్‌లో ఒక జంట వివాహానికి ముందు లైంగిక సంబంధం కలిగి ఉన్నందుకు షరియా చట్టం కింద ఒక్కొక్కరికి 100 కొరడా దెబ్బల శిక్షను బహిరంగంగా అమలు చేశారు. అసెహ్ ఇండోనేషియాలో షరియా చట్టాన్ని అమలు చేసే ఏకైక ప్రాంతం. ఇక్కడ వివాహేతర సంబంధాలు, స్వలింగ సంబంధాలు, మద్యం సేవనం, జూదం వంటి నేరాలకు బహిరంగ కొరడా దెబ్బల శిక్ష విధిస్తారు.బాండా అసెహ్‌లోని ఒక బహిరంగ పార్క్‌లో ఈ జంట ఒక్కొక్కరూ 100 కొరడా దెబ్బల శిక్షను అనుభవించారు. పురుషుడికి శిక్షను రాటన్ కర్రతో అమలు చేశారు. మహిళా నిందితురాలిని ఒక మహిళా షరియా పోలీసు అధికారి కొరడాతో కొట్టింది. ఈ శిక్షను స్థానిక అధికారులు, వైద్య సిబ్బంది పర్యవేక్షించారు . జనం సమక్షంలో ఈ శిక్ష అమలు చేశారు. వీరితో పాటు మద్యం సేవనం, ఆన్‌లైన్ జూదం సంబంధిత నేరాలకు మరో ముగ్గురు వ్యక్తులు మొత్తం 49 కొరడా దెబ్బల శిక్షను అనుభవించారు. అసెహ్ ఇండోనేషియాలో 2001లో కేంద్ర ప్రభుత్వం చేసిన ఒక ఒప్పందం ద్వారా ప్రత్యేక స్వయంప్రతిపత్తిని పొందింది. దీర్ఘకాల సెపరటిస్ట్ తిరుగుబాటును అణచివేయడానికి. 2015లో, అసెహ్‌లో షరియా చట్టాన్ని ఒక శాతం జనాభా ఉండే గైర్-ముస్లిములకు కూడా వర్తింప చేశారు. ఇది వివాహేతర సంబంధాలు, స్వలింగ సంబంధాలు, జూదం, మద్యం సేవనం, మహిళలు గట్టి దుస్తులు ధరించడం, పురుషులు శుక్రవారం ప్రార్థనలు చేయకపోవడం వంటి నేరాలకు 100 కొరడా దెబ్బల వరకు శిక్షలను అనుమతిస్తుంది. ఈ బహిరంగ కొరడా శిక్షలు మానవ హక్కుల సంస్థల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నాయి. ఈ శిక్షను అవమానకరమైనది , అమానవీయమైనదిగా ప్రకటించాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు ఈ శిక్షలు ఇండోనేషియా సంతకం చేసిన అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందాలను ఉల్లంఘిస్తాయని వాదించాయి. అయితే అసెహ్ జనాభాలో ఈ శిక్షలకు గణనీయమైన మద్దతు ఉంది. మత ఉల్లంఘనలను నిరోధించడానికి ఒక సాంప్రదాయక మార్గంగా ప్రజలు నమ్ముతూంటారు. ఇండోనేషియా జాతీయ క్రిమినల్ కోడ్ వివాహేతర సంబంధాలను నియంత్రించదు, కానీ 2022లో ఆమోదించిన కొత్త క్రిమినల్ కోడ్ 2026 నుండి వివాహేతర శృంగారాన్నిను నేరంగా పరిగణిస్తుంది. అయితే, అసెహ్‌లో షరియా చట్టం ఈ నేరాలను ఇప్పటికే నిషేధించి శిక్షలు అమలు చేస్తోంది.

# నేతన్నకు భరోసా

కరీంనగర్, జూన్ 6, తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త స్కీమ్ అమలుకు సిద్ధమైంది. చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు 'నేతన్నకు భరోసా' పథకాన్ని అమలు చేయనుంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను తాజాగా విడుదల చేసింది.ఈ స్కీమ్ అమలు కోసం 48.00 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. సంవత్సరానికి 2 విడతలుగా నేత మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం అందనుంది. ఈ స్కీమ్ కింద 40 వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఈ స్కీమ్ కు సంబంధించి వివరాలను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.నేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జూన్ 2వ తేదీన జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇందుకోసం రూ.48.00 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు.మార్గదర్శకాలివే:ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం అందిస్తారు.గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ.18,000 మరియు అనుబంధ కార్మికులకు రూ.6,000 అందించడం జరుగుతుంది.ఈ స్కీమ్ కింద దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని వివరించారు.

తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చన్నారు.ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది.18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులవుతారు.జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకాన్ని జమ చేస్తారు.సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి) నేత కార్మికునికి రూ.9,000, అనుబంధ కార్మికునికి రూ.3,000 జమ చేస్తారు.మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయనివారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే? మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో అందిస్తారని మంత్రి తుమ్మల వివరించారు.

# మేకిన్ ఇండియాలో మరో అడుగు

హైదరాబాద్, జూన్ 6, హైదరాబాద్‌కు ప్రతిష్టాత్మకమైన పెట్టుబడి వస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' కింద భారతదేశ రక్షణ తయారీ రంగంలో ఓ కీలక ప్రాజెక్టు హైదరాబాద్ లో ఏర్పాటు కావడానికి రంగం సిద్ధమయింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (ంయాబ), ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం డస్సాల్ట్ ఏవియేషన్‌తో నాలుగు కీలకమైన ఉత్పత్తి బదిలీ ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్ భాగాలను స్థానికంగా తయారు చేయడానికి అవకాశం కల్పిస్తాయి. ఈ విడి భాగాలు ఇప్పటివరకు ఫ్రాన్స్‌లో మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. భారతదేశంలో ఒక ఖచ్చితమైన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గణనీయమైన పెట్టుబడిని పెడతామని దసాల్ట్ ఏవియేషన్ ప్రకటించింది. ఇది ప్రపంచ ఏరోస్పేస్ సప్లై చైన్‌లో కీలకంగా మారుతుంది. ఈ ఒప్పందంలో భాగంగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. ఈ ప్లాంట్ రాఫెల్ యుద్ధ విమానానికి అవసరం అయిన ఫ్యూజ్‌లేజ్ షెల్‌లతో సహా రాఫెల్ జెట్ ప్రధాన ఫ్యూజ్‌లేజ్ విభాగాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ భాగాలు యుద్ధ విమానంలో ప్రధానభాగంగా ఉంటాయి.

# ట్రంప్.. మస్క్ మధ్య పెరుగుతున్న దూరం



న్యూయార్క్, జూన్ 6, (న్యూస్ పల్స్)రిపబ్లికన్ టాక్స్ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. వారి స్నేహంలో చీలికలు వస్తున్నట్లు కనిపిస్తున్నాయి. టాక్స్ బిల్లుపై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేయగా, ఎలాన్ మస్క్ స్పందిస్తూ, తాను లేకపోతే డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల్లో గెలిచేవారు కాదని అన్నారు.ఎలాన్ మస్క్ ఎక్స్ లో ఇలా రాసుకొచ్చారు, "నేను లేకుండా ట్రంప్ ఎన్నికల్లో ఓడిపోయేవారు, డెమోక్రటిక్ పార్టీ హౌస్‌ను నియంత్రించేవాళ్లు. రిపబ్లికన్లు సెనేట్‌లో 51-49గా ఉండేవారు." దీనికి ముందు, డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రిపబ్లికన్ టాక్స్ బిల్లును ఎలాన్ మస్క్ వ్యతిరేకించినందుకు తాను చాలా నిరాశకు గురయ్యానని అన్నారు. ట్రంప్ మాట్లాడుతూ ఎలాన్ మస్క్‌కు వైట్ హౌస్ గుర్తుకు వస్తుందని, అతను ట్రంప్ డిరేంజ్‌మెంట్ సిండ్రోమ్‌తో బాధపడుతున్నాడని అన్నారు. న్యూస్ ఏజెన్సీ అసోసియేటెడ్ ప్రెస్ ప్రకారం, డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "నేను ఎలాన్ వైఖరి పట్ల చాలా నిరాశకు గురయ్యాను. నేను ఎలాన్‌కు చాలా సహాయం చేశాను." అని అన్నారు. అధ్యక్షుడు అత్యంత సన్నిహితమైన ఎలాన్ మస్క్‌ను విమర్శించారు, కొన్ని రోజుల క్రితం టెస్లా సీఈఓ అమెరికా అధ్యక్షుడి వ్యయ బిల్లును వ్యతిరేకించి, దానిని అసహ్యకరమైనదిగా అభివర్ణించారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఇలా రాశారు, "క్షమించండి, కానీ నేను దీన్ని భరించలేను. ఈ అగౌరవకరమైన కాంగ్రెస్ వ్యయ బిల్లు చాలా అవమానకరమైంది. దీనికి ఓటు వేసిన వారికి సిగ్గుండాలి: మీరు తప్పు చేశారని మీకు తెలుసు. మీకు తెలుసు."బిల్లును విమర్శిస్తూ, ప్రజలను తమ ప్రతినిధులను సంప్రదించి ఈ చట్టాన్ని రద్దు చేసేలా డిమాండ్ చేయాలని ఎలాన్ మస్క్ కోరారు. సోషల్ మీడియా వేది కగా పోస్టు పెడుతూ, "ఈ వ్యయ బిల్లు అమెరికా చరిత్రలో రుణ పరిమితి పెంచేదిగా ఉంటుందని! ఇది రుణ బానిసత్వ బిల్లు."మస్క్ ఈ విమర్శలు చేసిన సమయంలో సెనేట్‌లో బిల్లుపై ట్రంప్ తన అభిప్రా యాన్ని చెబుతున్నారు. బిల్లుకు సంబంధించి మస్క్ చేసిన బహిరంగ విమర్శలపై వైట్ హౌస్ స్పందిస్తూ, అధ్యక్షుడు తన అభిప్రాయాన్ని మార్చుకోరని తెలిపింది.వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ, "ఎలాన్ మస్క్ ఈ బిల్లుపై ఎలాంటి వైఖరి కలిగి ఉన్నారో అధ్యక్షుడికి ఇప్పటికే తెలుసు.ఇది అధ్యక్షుడి అభిప్రాయాన్ని మార్చదు. ఇది గొప్ప అద్భుతమైన బిల్లు, ఆయన దానికి కట్టుబడి ఉన్నారు" ఎక్స్ వేదికగా దీనిపై పెద్ద సుదీర్ఘమైన డిబేట్ రన్ చేస్తున్నారు ఎలాన్ మస్క్. వనిలో వనిగా అమెరికాలో మరో రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని అది న్యూ బ్లడ్‌తో నిండి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్టీ పెట్టే అంశంపై స్పందన కోరేందుకు ఓ పోల్‌ను కూడా రన్ చేస్తున్నారు.

# రాజాసింగ్ దారెటు

హైదరాబాద్, జూన్ 6, రాజాసింగ్. కట్టర్ హిందూ. 2018లో తెలంగాణలో బీజేపీ గెలిచిన ఒకే ఒక్క సీటు ఆయనదే. తెలంగాణలోనే కాదు..నార్త్ స్టేట్స్‌లో రాజాసింగ్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. ధిక్కార స్వరం వినిపిస్తూ..ఏకంగా స్టేట్ లీడర్లను టార్గెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన అసంతృప్తిని తెలియజేస్తూ..రాష్ట్ర నాయకత్వం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పాత సామాన్లను బయటకు పంపితే పార్టీ బాగుపడుతుందని డా.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులపై ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసి చర్చకు దారి తీశారు రాజాసింగ్.హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ, ఎంపీ అభ్యర్థిగా మాధవీలత సెలక్షన్, గోల్కొండ జిల్లా అధ్యక్ష పోస్ట్ విషయంలో..ఇలా అడపా దడపా రాష్ట్ర నాయకులపై రాజాసింగ్ తన గళం వినిపిస్తూ వస్తున్నారు. కానీ ఎమ్మెల్సీ కవిత కామెంట్స్ కరెక్టే అన్నట్లుగా..రాజాసింగ్ స్పందించిన తీరే పెద్ద చర్చకు దారితీసిందిబీజేపీలో విలీనం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైందని కామెంట్స్ చేసి ఎమ్మెల్యే కవిత కారు పార్టీలో కలకలం సృష్టించారు. తమ పార్టీ నేతలు మంచి ప్యాకేజీ ఇస్తే దేనికైనా సిద్ధపడుతారంటూ రాజాసింగ్ బీజేపీలో రచ్చకు తెరలేపారు. అయితే రాజాసింగ్ వ్యాఖ్యలపై కొందరు బీజేపీ కార్యకర్తలు మండిపడుతున్నారట. రాజాసింగ్ లైన్ దాటుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారట. రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ కూడా చేస్తున్నారట. ఈ వ్యవహారంపై ఆగ్రహంతో ఉన్న రాజాసింగ్..సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టిన క్యాడర్‌పై కాకుండా వారి వెనకున్న నాయకుల టార్గెట్‌గా అటాక్ షురూ చేశారట.ఈ విషయాలన్నీ నిశితంగా గమనిస్తున్న జాతీయ నాయకత్వం రాజాసింగ్‌కు నోటీసులు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. మూడు, నాలుగు సార్లు, గెలిచినంత మాత్రన వారు ఏది మాట్లాడినా సాగుతుందని అనుకోవద్దని అవసరం అనుకుంటే చర్యలకు సిద్ధం కావాల్సి ఉంటుందని.. ఇటీవల జరిగిన వర్క్ షాప్‌లో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ హెచ్చరించారు.ఈ క్రమంలోనే రాజాసింగ్‌కు నోటీసులు ఇస్తారన్న దానిపై పార్టీ ఆఫీస్‌లో చర్చ జరుగుతుంది. నోటీసులు ఇస్తారన్న మ్యాటర్ లీక్ కావడంతో గోషామాల్ ఎమ్మెల్యే స్వరం పెంచారు. తనకు నోటీసులు ఇవ్వడం కాదు దమ్ముంటే సస్పెండ్ చేయాలని సవాల్ చేస్తున్నారు. తాను బయటికి వెళ్లే ముందు అందరి బండారాన్ని బయటపెడతానని హెచ్చరిస్తున్నారు .అయితే రాజాసింగ్ కామెంట్స్..అందుకు బీజేపీ నేతల నో రియాక్షన్ చూస్తుంటే.. అసలు ఏం జరుగుతుందో పార్టీ క్యాడర్, లీడర్లకు అర్థం కావడం లేదట. బీజేపీని రాజాసింగ్ టార్గెట్ చేస్తున్నారా? లేక రాజాసింగ్‌నే రాష్ట్ర పార్టీ నేతలు టార్గెట్ చేస్తున్నారా అనేది అర్థం కావడం లేదట. బండి సంజయ్‌తో పాటు పలువురు నేతలు తనతో బానే ఉంటూ..కిషన్‌రెడ్డితో కలిసి తనపై కుట్ర చేస్తున్నారని భావిస్తున్నారట రాజాసింగ్.

# దుమ్మురేపుతున్న ఇండియన్ ఉమెన్

ముంబై, జూన్ 6, భారతీయ మహిళలు కేవలం గృహాలకు మాత్రమే పరిమితం కాకుండా, అన్ని రంగాలలో తమ సత్తాను చాటుతున్నారు. ఆర్థిక రంగం, టెక్నాలజీ, కళలు, స్టార్టప్‌ల వంటి వివిధ రంగాలలో మార్పునకు కారణమవుతున్న 97 మంది స్ఫూర్తిదాయకమైన భారతీయ మహిళలను గుర్తిస్తూ..కాండెర్ హురున్ ఇండియా సంయుక్తంగా 2025 సంవత్సరానికి గాను తొలి 'కాండెర్ హురున్ ఇండియా మహిళా నాయకుల జాబితా' ను విడుదల చేశాయి.భారతీయ మహిళలు కేవలం గృహాలకు మాత్రమే పరిమితం కాకుండా, అన్ని రంగాలలో తమ సత్తాను చాటుతున్నారు. ఆర్థిక రంగం, టెక్నాలజీ, కళలు, స్టార్టప్‌లవంటి వివిధ రంగాలలో మార్పునకు కారణమవుతున్న 97 మంది స్ఫూర్తిదాయకమైన భారతీయ మహిళలను గుర్తిస్తూ..కాండెర్ హురున్ ఇండియా సంయుక్తంగా 2025 సంవత్సరానికి గాను తొలి 'కాండెర్ హురున్ ఇండియా మహిళా నాయకుల జాబితా' ను విడుదల చేశాయి. ఈ జాబితాలో నిలిచిన మహిళలు తమ అసాధారణమైన నాయకత్వ లక్షణాలతో దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారు.మార్కెట్ లీడర్‌షిప్‌ను పరిగణనలోకి తీసుకుంటూ వారు నాయకత్వం వహిస్తున్న కంపెనీల విలువ ఆధారంగా అగ్రశ్రేణి 10 మంది మహిళా ప్రొఫెషనల్స్‌కు ర్యాంకులు ఇచ్చారు.శాంతి ఏకాంబరం కోటక్ మహీంద్రా బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శాంతి ఏకాంబరం, తన కంపెనీ విలువ రూ.3.81 లక్షల కోట్లు కావడంతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.పర్మిందర్ చోప్రా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన పర్మిందర్ చోప్రా, తన కంపెనీ విలువరూ.1.44 లక్షల కోట్లతో ఆమె తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ జాబితా దేశంలోని ఆర్థిక కార్పొరేట్ రంగాలలో మహిళల ఆధిపత్యాన్ని సూచిస్తుంది.అలాగే ఫస్ట్ జనరేషన్ వెల్త్ క్రియేటర్లుగా తమకంటూ ఒక గుర్తింపును ఏర్పరచుకున్న మహిళల జాబితాలో రాధా వేంబు ముందున్నారు.రాధా వేంబు: జొహో సహ-వ్యవస్థాపకురాలు అయిన రాధా వేంబు రూ.55,300 కోట్ల వ్యక్తిగత సంపదతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఆమె ఇండియా రిచ్ లిస్ట్ 2024, గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024, ఫిలాంత్రోపీ లిస్ట్ 2024 వంటి పలు ప్రతిష్టాత్మక జాబితాలలో కూడా స్థానం సంపాదించుకున్నారు.జయశ్రీ ఉల్లాల్ : అరిస్టా నెట్‌వర్క్స్ సీఈఓ అయిన జయశ్రీ ఉల్లాల్, రూ.48,900 కోట్ల వ్యక్తిగత సంపదతో ఈ విభాగంలో ఆమె తర్వాతి స్థానంలో ఉన్నారు.తమ స్వయంకృషితో సంపదను సృష్టించుకున్న మహిళల జాబితా ఇది. వ్యాపార విలువలు, ఇన్వెస్ట్ మెంట్ అసెట్స్ లను పరిగణలోకి తీసుకుని ఈ జాబితాను రూపొందించారు.నెక్స్ట్ జనరేషన్ నాయకుల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాదర్ మల్హోత్రా మొదటి స్థానంలో నిలిచారు. ఆమె నాయకత్వంలో హెచ్‌సీఎల్ టెక్ (ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. 60 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ రూ.1.11 లక్షల కోట్ల ఆదాయాన్ని సాధించింది. 2025 మార్చిలో శివ్ నాదర్ తన హెచ్‌సీఎల్ షేర్లలో 47 శాతం రోష్నీ నాదర్ మల్హోత్రాకు బహుమతిగా ఇవ్వడంతో ఆమె మెజారిటీ వాటాదారుగా మారారు. దీనితో ఆమె భారతదేశంలో మూడవ అత్యంత సంపన్న వ్యక్తిగా, ప్రపంచంలో ఐదవ అత్యంత సంపన్న మహిళగా అవతరించారు.ముంబై మహిళా నాయకత్వానికి కేంద్రం!ఈ జాబితాలో ఉన్న 97 మంది మహిళలలో 38 మంది ముంబై కేంద్రంగా పనిచేస్తున్నారు. దీనితో ముంబై భారతదేశంలో మహిళా నాయకత్వానికి అతిపెద్ద కేంద్రంగా అవతరించింది. ఢిల్లీ 12 మందితో, బెంగళూరు 10 మంది నాయకులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

భారతీయ యువ మహిళలు చాలా తక్కువ వయసులోనే నాయకత్వ స్థానాలను చేపడుతున్నారు. ఈ జాబితాలో ఉన్న మహిళల సగటు వయస్సు 51 సంవత్సరాలు. వారిలో సుమారు 25 శాతం మంది 26 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు వారు.మృణాల్ పాంచల్ : 26 ఏళ్ల మృణాల్ పాంచల్, ఎంఆర్‌యూచా బ్యూటీ ఇన్‌ఫ్లుయెన్సర్ ఫౌండర్ విభాగంలో 5.5 మిలియన్ల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లతో అగ్రస్థానంలో ఉన్నారు.శ్రద్ధా కపూర్ : అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న సెలబ్రిటీ ఇన్వెస్టర్ శ్రద్ధా కపూర్, 94.1 మిలియన్ల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లతో ముందున్నారు. ఆమె మైగ్లామ్, షూన్య వంటి బ్రాండ్‌లలో పెట్టుబడులు పెట్టారు.దేవాన్షి కేజ్రీవాల్ 28 ఏళ్ల దేవాన్షి కేజ్రీవాల్, స్కిల్‌మాటిక్స్ సహ-వ్యవస్థాపకురాలు, ఈ జాబితాలో అతి పిన్న వయస్సు గల వ్యాపార నాయకురాలు.అర్పితా సింగ్: మరోవైపు, 87 ఏళ్ల కళాకారిణి అర్పితా సింగ్ ఈ జాబితాలో అత్యంత వృద్ధురాలు. క్రియేటివిటీకి వయస్సుతో సంబంధం లేదని ఆమె నిరూపించారు.రోహిణి నిలేకని దాతృత్వ రంగంలో రోహిణి నిలేకని ప్రత్యేకంగా నిలిచారు. తన ఫౌండేషన్ ద్వారా రూ.154 కోట్లు విరాళంగా ఇచ్చారు.

# పెద్ద ధన్వాడలో ఏం జరుగుతోంది

మహబూబ్ నగర్ జూన్ 6,జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ ప్రజలు మరోసారి భగ్గుమన్నారు. వ్యతిరేకిస్తున్నా ఇథనాల్ పరిశ్రమ పెట్టేందుకు ప్రయత్నించడాన్ని అడ్డుకున్నారు. ఆ సంస్థ కార్యకలాపాలు చేపట్టడంపై భగ్గుమంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 గ్రామాల ప్రజలు తిరుగుబాటుతో మరోసారి ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం చర్చనీయాంశమైంది.పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాజోలి మండలంలోని పది గ్రామాల ప్రజలు ధర్నాలు చేస్తున్నారు. ఏడాది కాలంగా చేపడుతున్న ఆందోళనలు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. ఇన్ని రోజులు ఎలాంటి హడావుడి లేకపోయినా ప్రజలు మాత్రం ఆందోళన బాట వీడలేదు. ఫ్యాక్టరీ పూర్తిగా తరిమివేసే వరకు తగ్గేదేలే అన్నట్టు భీష్మించారు. కానీ బుధవారం నాడు ఒక్కసారిగా పరిశ్రమకు చెందిన వ్యక్తుల రావడంతో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. కంపెనీకి చెందిన సామగ్రిని ధ్వంసం చేశారు. గాయత్రి కంపెనీ పెద్దధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేసింది. ప్రభుత్వ అనుమతితో గత అక్టోబర్‌లో పనులు చేపట్టేందుకు యత్నించింది. అప్పట్లోనే దీన్ని ఆ ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రాణాలు తీసే పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని నినాదాలు చేశారు. అక్కడి నుంచి తరలించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు.ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ధర్నాలు, ఆందోళనలు చేస్తూ వినతి పత్రాలు ఇస్తున్నా ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో జనవరిలో రిలే దీక్షలు చేశారు. ఆందోళన తీవ్రతరం అవుతున్న టైంలో ప్రభుత్వం స్పందించింది. కాంగ్రెస్ లీడర్లు ప్రజలతో వెళ్లి చర్చించారు. జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఈ చర్చలు జరిగాయి. ప్రజల ఆగ్రహాన్ని ఆవేదన గమనించిన ప్రజాప్రతినిధులు, అధికారులు పనులు ఆపుతున్నట్టు ప్రకటించారు. పనులు ఆపడం కాదని ఫ్యాక్టరీయే తరలించాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు.పనులు ఆపిన అధికారులు ఫ్యాక్టరీ తరలింపుపై మాత్రం ఇంత వరకు తేల్చలేదు. కానీ మళ్లీ ఫ్యాక్టరీ పనుల్లో కదలిక వచ్చింది. బుధవారం పరిశ్రమకు చెందిన వ్యక్తులు వచ్చి అక్కడ చర్యలు చేపట్టారు. దీన్ని గ్రహించిన పెద్దధన్వాడ మరోసారి ఆగ్రహంతో ఊగిపోయారు. పనులు ఆపాలంటూ రోడ్డుపై ధర్నాలు చేశారు. కంపెనీకి చెందిన వ్యక్తులను అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పనులు ఆపేస్తున్నట్టు అధికారులు చెప్పారని ఇప్పుడు ఎలా మొదలు పెడతారని ప్రశ్నించారు. చిన్న పెద్ద అంతా స్పాట్‌కు చేరుకొని పనులు జరగనీయకుండా అడ్డుకున్నారు. ఉద్రిక్తత ఎక్కువ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ధర్నా చేస్తున్న వారిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో తోపులాట చోటు చేసుకుంది. కొందరు కిందపడిపోయారు. వారికి గాయాలు అయ్యాయి. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు విధ్వంసానికి దిగారు. పరిశ్రమ సిబ్బంది పనులు చేస్తున్న ప్రాంతంలో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశారు. గుడారాలు పీకేశారు. కంటెయినర్‌కు నిప్పుపెట్టారు. జేసీబీ, కార్లు, టిప్పర్ ధ్వంసం చేశారు. పనులు చేయడానికి వచ్చిన కూలీలను తరిమేశారు. పోలీసులు అతికష్టమ్మీద ఆందోళనలను అదుపు చేశారు. నిరసనల్లో విధ్వంసానికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆందోళనకారులను అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న అంలపూర్ ఎమ్మెల్యే విజయుడు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆందోళనకారులను పరామర్శించారు. అయితే తమను పోలీసులతో కాకుండా ఫ్యాక్టరీ సిబ్బందితో వచ్చిన బౌన్సర్‌లు కొట్టారని ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన మండిపడ్డారు. బౌన్సర్లతో ఆందోళనకారులను కొట్టించడం ఏంటని నిలదీశారు. ఆందోళనకారులపై చేయి చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఎకరానికి 50 లక్షల డిమాండ్అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోసం రూ. 4వేల కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. అదే నారాయణపేట్-కొడంగల్, ఎత్తిపోతల పథకం. దీన్ని పూర్తి చేసి.. ఈ ప్రాంతంలో1,30,000 ఎకరాలకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్ తాగు, సాగు నీటి అవసరాలను తీర్చడం కోసం ఈప్రాజెక్ట్ నిర్మాణం మొదలు పెట్టారు.ప్రస్తుతం ప్రాజెక్ట్ పనులు ఒక్కొక్కటి పట్టాలెక్కుతున్నాయి. ఇలా ఉండగా నారయణపేట-కొడంగల్ ప్రాజెక్ట్ వల్ల భూములు కోల్పోయే రైతులు అధికారులకు షాకిచ్చారు. తమ భూములకు ఎకరానికి రూ.70 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో చేసేదేం లేక అధికారలు వెనుతిరిగారు. రెండు గ్రామాల ప్రజలు ఇలా వ్యతిరేకత వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంంగా భూములు కోల్పోతున్న కాట్రేపల్లి, ఎర్నాగానిపల్లి రైతులు అధికారులకు షాకిచ్చారు. భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ.. అధికారుల ఎదుట సంతకాలు చేసేందుకు వారు నిరాకరించారు.

# ఏడాదిలో పూలెన్ని... రాళ్లెన్ని..

విజయవాడ, జూన్ 6,ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది అయింది న కనీ వినీ ఎరుగని మెజారిటీతో కూటమి అధికారం లోకి వచ్చింది.మొదటినుంచి చంద్రబాబు తీరు తెలిసిన వాళ్ళకి ఈసారి ఆయనలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ కనిపిస్తుంది. ఆయన తన మొఖంలోని ఫీలింగ్స్ కనిపించకుండా రాజకీయాల్లో చాలా జాగ్రత్తగా ఉండేవారు. కానీ ఈసారి ఆయన వీలైనంత ఎక్కువగా నవ్వుతున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా సామాన్యులతో కలిసి పోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రధానంగా ఆయనలో కనిపిస్తున్న మార్పు. తను బయటికి వస్తుంటే వీలైనంత తక్కువగా ఆర్భాటం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తనవల్ల కలగకూడదనే తాపత్రయం అడుగడుగునా కనిపిస్తుంది. అందుకే ఈసారి మహానాడు కూడా కడప నగరంలో జరిపినా వేదికను ట్రాఫిక్ కి ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ఊరికి 7 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. ఈ విషయంలో చంద్రబాబుకి ప్రజల నుంచి మంచి మార్కులు పడుతున్నాయి.టిడిపి రాజకీయ మొత్తం ప్రస్తుతం లోకేష్ చుట్టూనే నడుస్తుంది. ప్రభుత్వ పరంగానూ చిన్న బాస్ మాటే శిరధార్యం గా మారింది. అటు పార్టీ పైనా ఇటు పవర్ లోనూ లోకేష్ మరియు ఆయన టీం పూర్తిస్థాయిలో పట్టు బిగించింది. చంద్రబాబు సైతం భవిష్యత్తు నాయకుడిగా లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు. ఢిల్లీలోని బిజెపి నాయకత్వం దాన్ని గుర్తించింది. లోకేష్ మంగళగిరిలో జరుపుతున్న ప్రజా దర్బార్ సక్సెస్ సాధించటంతో ఆయన జిల్లాల పర్యటనలోనూ దాని కంటిన్యూ చేస్తున్నారు. 2014 -19 మధ్య లోకేష్ ను ప్రధానంగా పారిశ్రామిక వర్గాలే కలుస్తూ ఉండేవి. ఈసారి సామాన్య ప్రజల్ని కలవడానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రత్యర్థులు కూడా చంద్రబాబు కంటే ఎక్కువగా లోకేష్ ను టార్గెట్ చేస్తున్నారంటే లోకేష్ పవర్ సెంటర్ గా ఏ స్థాయిలో ఉన్నారో అర్థమవుతుంది. అలాగే స్టూడెంట్స్ తో వీలైనంత ఎక్కువగా ఆయన మమేకం అవడానికి చూస్తున్నారు. విద్యా వ్యవస్థలో వీలైనంత మార్పులు తేవడానికి ఆయన గట్టిగానే ప్రయత్నిస్తున్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తన ప్రాధాన్యత చూపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చేయడం వంటివి, అటవీ శాఖలో కుంకీ ఏనుగుల ను ప్రత్యేకంగా రప్పించడం వంటి కార్యక్రమాలతో మంచి పేరే తెచ్చుకుంటున్నారు. అయితే పొలిటికల్ గా మాత్రం ఆయన ఈ ఏడాదిలో తన స్టాండ్ మార్చుకున్నారు. పూర్తిస్థాయిలో సనాతన ధర్మం ఏజెండా గా కష్టపడుతున్నారు. ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల్లోనూ తన ప్రభావం చూపించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. మరో 15 ఏళు కూటములోనే కొనసాగుతామని ఆయన స్పష్టత ఇచ్చేయడంతో ఆయన ఒకే అంటే జనసేనలో చేరడానికి చాలామంది రెడీగా ఉన్నారు. కానీ విషయంలో జనసేన ఆచితూచి వ్యవహరిస్తుంది. కేంద్రంలో కూటమి కీలకం గా మారడంతో అమరావతికి తగినన్ని ఫండ్స్ బానే తెచ్చుకుంటున్నారు. గత ఐదేళ్లు పాడుబడిన అడవిలా మారిన అమరావతి కి కొత్త కళ వచ్చింది. అమరావతి పనులను ఏజెన్సీలకు టెండర్లు ఇచ్చేంతవరకకూ ఏడాదిలో పనులు జరిగాయి. జరగాల్సింది చాలానే ఉంది.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయాలని కష్టపడుతుంది కూటమి ప్రభుత్వం. ప్రజలు కూడా ఒక విధంగా చెప్పాలంటే కూటమి కి డెడ్లైన్ విధించినట్టే. దాంట్లో ఒక ఏడాది పూర్తయిపోవడంతో ఇంక నాలుగేళ్లు మాత్రమే సమయం మిగిలి ఉంది. పోలవరం పూర్తి చేయడంతో పాటుగా బనక చర్ల తో అనుసంధానం చేయాలని కొత్త ప్రాజెక్ట్ ని చంద్రబాబు అనౌన్స్ చేశారు. అది పూర్తయితే రాయలసీమ కూడా సస్య శ్యామలం అయినట్టే గత వైసిపి ప్రభుత్వం దెబ్బ తినడానికి అతిపెద్ద కారణం రోడ్లు. ఆ పరిస్థితి అర్థం చేసుకున్న కూటమి అధికారం లోకి వచ్చీ రాగానే రోడ్లపై పడ్డారు. ప్రస్తుతం ఏపీలో రోడ్లు ఓ దారి కయితే వచ్చాయి.ఈ ఒక్క యాడదలోనే ఏపీకి 9 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను తెచ్చే ప్రయత్నం చేసామన్నారు కూటమి మంత్రి టీజీ భరత్. అలాగే అమరావతిలో క్వాంటం వ్యాలి ప్రాజక్ట్ ను భవిష్యత్తు గేమ్ చేంజర్ గా చెబుతున్నారు సీయం చంద్రబాబు. అలాగే అమరావతి వైజాగ్ మెట్రో లకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలను త్వరలోనే అమలులో పెట్టి ప్రయత్నం చేస్తున్నారు. గత ఐదేళు ప్రజలకు లేని స్వేచ్ఛను మేము ఇచ్చాము అంటున్నారు కూటమి నేతలు. స్వయంగా సీఎం చంద్రబాబు సహా ప్రభుత్వంలో ఉన్న నేతలందరూ ఇదే మాట చెబుతూ వస్తారు చెబుతూ వస్తున్నారు. ప్రజలపై వేధింపులు తమ పాలన తో తగ్గించామని క్లెయిమ్ చేసుకుంటున్నారు. ఓమేర గ్రామీణ ప్రజల్లో కూడా ఈ భావం ఉంది.ఇక ఈ ఏడాది పాదంలో కుటుంబ ప్రభుత్వం పై వెలుపడుతున్న విమర్శలు కూడా చాలానే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అభివృద్ధి కంటే తమను హింసించిన వైసీపీ నేతలు పైనే రివెంజ్ తీసుకునే పనిలో పడ్డారని విమర్శలు ప్రతిపక్ష పార్టీల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ వారు చేస్తున్న ప్రచారం కొంతమేర ప్రభావం చూపుతోంది. అయితే ప్రజలు దీనిపై అంత పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వారి దృష్టి అంతా డెవలప్మెంట్ మీదే ఉంది. వాలంటీర్ల వ్యవస్థను తొలగించిన తర్వాత దాన్ని డీల్ చేసిన విధానం సరిగా లేదనే. అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఎన్నికల సమయంలో వాలంటీర్ల విధానాన్ని కొనసాగిస్తామని చెప్పినా పవర్ లోకి వచ్చాక మాత్రం మంగళం పాడేసారు.తిరుపతిలో ఆవు నెయ్యి కల్తీ జరిగినట్టు కూటమి చేసిన ప్రహసనం పెద్దగా వర్కౌట్ కాలేదు. మరోవైపు రాజకీయంగా ఎలాంటి అవకాశం వచ్చినా దాన్ని బిజెపి తీసుకుపోవడం టిడిపి నేతలకు పార్టీ పరంగా అసహనం కలిగిస్తుంది. అలాగని ఏపీకి బిజెపి నుంచి ఇబ్బడి ముబ్బడి గా సహాయమూ లభించడం లేదన్న అభిప్రాయం చాలా మందిలో ఉంది. అలాగే కరెంటు బిల్లులు పెరిగిపోవడం ఆ నెపానన్ని గత వైసిపి పై వేయడం కూటమికి ఇబ్బంది కలిగించే అంశమే. అలాగే గంజాయి నేరాలు కూటమి పాలన లో కూడా తగ్గలేదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. సూపర్ సిక్స్ అమలులో జరుగుతున్న జాప్యం కూడా కూటమి నేతలను ఇబ్బంది పాలు చేస్తోంది. ముఖ్యంగా తల్లికి వందనం, మహిళలకు ఫ్రీ బస్సు పథకాల అమలు కోసం జనం ఎదురుచూస్తున్నారు. ప్రతిపక్ష వైసిపి చేస్తున్న అతిపెద్ద తప్పు అసెంబ్లీకి వెళ్లకపోవడం అనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. మొత్తం రాష్ట్ర ప్రజల దృష్టిలో ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాన్ని చేజేతులా వదులుకుంటుంది వైసిపి చాలామంది భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వ విధానాల లోని తప్పిదాలను సమర్థవంతంగా తిప్పుకొట్టడంలో ఎక్కడో లోపం జరుగుతుంది అని విపక్ష పార్టీ కార్యకర్తలే అభిప్రాయపడుతున్న పరిస్థితి ఉంది. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి ఎక్కువగానే బెంగళూరులో ఉంటున్నారు అన్న ప్రచారాన్ని కూటమి ప్రజల్లో బాగా ప్రచారం చేసింది. ఆయన అందుబాటులో ఉండరనే అభిప్రాయమే ఎక్కువ మందిలో ఉంది.

# రేషన్ వద్దంటే నిత్యావసరాలు

ఏలూరు, జూన్ 6రేషన్ సరకులు పక్కదారి పట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లోనే నేరుగా రేషన్ ఇస్తోంది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ బియ్యం వద్దు అన్న వాళ్లకు నిత్యవసర సరకులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇలా చేయడం వల్ల బియ్యం పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం తెలిసిందే. ఎన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా చట్టాల్లోని లోపాలని వినియోగించుకొని కేటుగాళ్లు తప్పించుకుంటున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం వల్ల ఇలాంటి దందా విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం షాపుల ద్వారా పంపిణీ చేపట్టింది. కానీ ఇలా పంపిణీ చేపట్టిన తొలి రోజే భారీ సంఖ్య రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు.రేషన్ బియ్యం మాఫీ వెనుకాల ఉన్న వారి ఎత్తులు ఒక రకంగా ఉంటే... రేషన్ బియ్యం అవసరం లేని వాళ్లు వాటిని అమ్ముతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ మధ్య వివిధ ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో మాట్లాడిన శాసనసభా కమిటీ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యశ్రీ తోపాటు ఇతర ప్రభుత్వ పథకాల కోసం కొందరు రేషన్ కార్డు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి వారికి రేషన్ అవసరం లేదని అందుకే వారు ఆ రేషన్ తీసుకొని అమ్మేయడమో లేదా రేషన్ డీలర్‌కు వదిలేయడంతో వాళ్లు అమ్ముకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికెట్టేందుకు కేవలం ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డు తీసుకుంటున్న వారికి వేరే కార్డు ఇస్తే సరిపోతుందన్నారు. ఆరోగ్య శ్రీకు వేరుగా కార్డు ఇస్తే వాళ్లకు రేషన్ కార్డు కట్ చేయవచ్చని తెలిపారు. ఫలితంగా రేషన్ పక్కదారి పట్టే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేరుగా రేషన్ కార్డు కట్ చేస్తే వ్యతిరేకత వస్తుందని ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తోంది. అలాంటి వారందరి నుంచి ముందే సమాచారం సేకరించి వారికి నిత్యవసర సరకులు ఇవ్వబోతున్నారు. బియ్యంం వద్దంటే వారికి కందిపప్పు, నూనెతోపాటు ఇతర సరకులు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు. నలుగురు ఉండే కుటుంబంపై ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు పెడుతుంది. అదే ఖర్చు నిత్యవసరాలు ఇవ్వగలిగితే వారికి కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తోంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు అభిప్రాయసేకరణ చేసిన తర్వాత ఇంప్లిమెంట్ చేయనున్నారు. భవిష్యత్‌లో సన్నబియ్యం కూడా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నట్టుంది. అప్పుడు మాఫియా మరింత రెచ్చిపోతుందని ఇప్పటి నుంచే దాన్ని కట్టడి చేయాలనే ఆలోచన ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడ రేషన్ బియ్యాన్ని బ్లాక్‌లో కొంటున్న వాళ్లంతా వాటిని పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసుకున్నారు.

# గులాబీ బాటలో జగన్ అన్న

విజయవాడ, జూన్ 6 జగన్మోహన్ రెడ్డికెసిఆర్ ను ఫాలో అవుతున్నారా? ఆయన సలహాలతోనే రాజకీయం చేస్తున్నారా? ఆయన మాదిరిగానే ఇంట్లో ఉండి క్యాడర్ తో ఆందోళనలు చేయిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ ఆయన మాత్రం ఎంచక్కా బెంగళూరు ప్యాలెస్ కు వెళ్లిపోయారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం కేసీఆర్ ఇదే ఫార్ములాను అనుసరించారు. క్యాడర్ను, తెలంగాణ ప్రజలను ఉద్యమంలోకి దించి తాను మాత్రం ఫామ్ హౌస్ లో ఉండి పోయేవారు. ఇప్పుడు జగన్ పరిస్థితి అలానే ఉంది. అధికారపక్షంపై పోరాటం చేయాలని క్యాడర్ ను పురమాయించి.. ఆయన మాత్రం బెంగళూరు వెళ్ళిపోయారు. వెన్నుపోటు హైలెట్స్ తో సాయంత్రం తీరిగ్గా ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. వెన్నుపోటు గ్రాండ్ సక్సెస్ అంటూ ట్వీట్ చేశారు. అయితే ఇది అచ్చం కెసిఆర్ స్ట్రాటజీ మాదిరిగా ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.జగన్ ఏదైనా ప్లాన్ చేశారంటే అది పక్కాగా ఉంటుంది. ఇటువంటి ఆందోళనలు జరిపినప్పుడు తాను మాత్రమే ఉండేలా ప్లాన్ చేసుకునేవారు. తానే స్వయంగా చేయాలనే స్వభావం ఆయనది. సెల్ఫ్ ప్రొజెక్షన్ కోసం జగన్ ఎక్కువగా పరితపిస్తుంటారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతు దీక్ష, నిరుద్యోగుల దీక్ష వంటివి చేపట్టినప్పుడు ఇటువంటి దృశ్యాలే కనిపించేవి. పాదయాత్ర తో పాటు ఓదార్పు యాత్ర సమయంలో ఫోకస్ అంత తన చుట్టూనే ఉండేలా జాగ్రత్త పడేవారు. కానీ నిన్న జరిగిన వెన్నుపోటు దినంలో మాత్రం అంత డిఫరెంట్ గా కనిపిస్తోంది. కెసిఆర్ మార్కు పాలిటిక్స్ అంటూ తేడా చూసుకుంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఇలానే చేసేవారు. తాను ఇంట్లో కూర్చుని నేతలతో పాటు క్యాడర్ కు టాస్కులు ఇచ్చేవారు. తెలంగాణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేసిఆర్ కు సహకరించాయి. ఏపీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సాయం అందించారు కేసీఆర్. తెలంగాణ అసెంబ్లీ పోలింగ్ రోజున నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీదకు ఏపీ పోలీసులకు పంపించి.. పరోక్షంగా కెసిఆర్ కు రాజకీయ లబ్ధి చేకూరేలా వ్యవహరించారు జగన్. కానీ ఆ ప్రయత్నం వర్కౌట్ కాలేదు. అయితే ఇప్పుడు ఇద్దరూ ప్రతిపక్షంలో ఉన్నారు. ఉమ్మడి శత్రువుగా చంద్రబాబు ఉన్నారు. చంద్రబాబు మీద కోపంతో జగన్కు బాగా దగ్గరయ్యారు కెసిఆర్. అప్పటినుంచి వారి మధ్య రాజకీయ బంధం కొనసాగుతూనే ఉందిప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డికి సలహాదారులు లేరు. అందుకే కెసిఆర్ సలహాదారుడిగా మారిపోయారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయ వ్యూహకర్తగా, చాణుక్యుడిగా కెసిఆర్ కు పేరు ఉంది. అయితే ఆయన తెలంగాణలో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అందుకే కనీసం ఏపీలో తన మిత్రుడు జగన్ బలపడితే.. తాను బలపడతాను అన్న రేంజ్ కు వచ్చినట్లు తెలుస్తోంది. ఆపై మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డి తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పార్టీని కూడా నడపడానికి తన వద్ద డబ్బులు లేవని తేల్చేశారు. అయితే రాజకీయ సహచరులకు పార్టీలు నడిపేందుకు కేసిఆర్ ఆర్థిక సాయం చేస్తారన్న పేరు ఉంది. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నేతలు తమ రాజకీయ అవసరాల కోసం కేసీఆర్ను ఆశ్రయిస్తారన్న టాక్ జాతీయస్థాయిలో ఉంది. ఇప్పుడు కూడా ఏపీలో జగన్మోహన్ రెడ్డికి తన విలువైన సలహాలతో పాటు ఆర్థిక సాయం అందిస్తున్నారని ప్రచారం అయితే జరుగుతోంది. నిన్నటి వెన్నుపోటు దినం లో జగన్మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు కేసీఆర్ కు అత్యంత దగ్గరగా ఉంది. దీంతో కెసిఆర్ ను జగన్ ఫాలో అవుతున్నారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి.

# జగన్ కు జైలు తప్పదా



విజయవాడ, జూన్ 6 ఏపీలో విచిత్ర రాజకీయాలు నడుస్తున్నాయి. గతంలో తమిళనాడు మాదిరిగా ప్రతీకార రాజకీయాలకు చిరునామాగా ఏపీ మారుతోంది. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంత పరిస్థితి మారింది. అక్కడ ప్రభుత్వం మారిన ప్రతిసారి రాజకీయ ప్రత్యర్థులను వేధించడం పరిపాటిగా ఉండేది. దానికి బ్రేక్ వేశారు సీఎం స్టాలిన్. అయితే దురదృష్టవశాత్తు ఏపీలో మాత్రం ఆ పరిస్థితి ఎక్కువవుతోంది. అక్రమాస్తుల కేసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. నెలలపాటు జైల్లో ఉండి పోయారు. అయితే తన అరెస్ట్ కు చంద్రబాబు కారణమని భావించిన జగన్మోహన్ రెడ్డి.. అదే చంద్రబాబును అక్రమాస్తుల కేసుల్లో అరెస్టు చేయించారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచగలిగారు. అయితే మొన్నటి ఎన్నికల్లో అదే ప్రభావం చూపించింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయాలన్న డిమాండ్ అధికార పార్టీ నుంచి వినిపిస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో మద్యం కుంభకోణం తో పాటు ఇతర కేసుల్లో వైసీపీ నేతలు అరెస్ట్ అయ్యారు. కొందరు బెయిల్ పై బయటకు కూడా వచ్చారు. అయితే మద్యం కుంభకోణంలో తదుపరి అరెస్ట్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఈ కేసుల్లో కీలక నేతలు, అప్పటి సీఎం ఓ అధికారులు అరెస్ట్ అయ్యారు. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం జోరుగా సాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయంలో భిన్న కామెంట్స్ వ్యక్తం చేశారు. జగన్ అరెస్టు వీలు కాదని అర్థం వచ్చేలా మాట్లాడారు.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో క్యాబినెట్ భేటీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పలు అంశాలను చర్చించి ఆమోదం పొందారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై చర్చించారు. ఈ క్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయాన్ని ప్రస్తావించారు. జగన్ అరెస్ట్ కోసం అంతా ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. తనను అరెస్టు చేసినం దున.. జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేద్దామంటే ఎలా అని ప్రశ్నించారు. సరైన ఆధారాలు, రుజువులు లేకుండా అరెస్ట్ జరగదని అర్థం వచ్చేలా మాట్లాడారు. నిందితులు, నేరచరితుల తో రాజకీయంగా పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని.. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తేల్చి చెప్పారు. తద్వారా ప్రతీకార రాజకీయాలు లేవని సంకేతాలు ఇచ్చారు.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అరెస్టు కావాలని సగటు టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయి.

# చిక్కని పట్టు

నెల్లూరు, జూన్ 6 వైసీపీ అధినేత జగన్‌కు ముందున్నది ముళ్లదారే. ఈ విషయంలో ఎలాంటి శషభిషలకు తావులేదు. ఆయన అనుకున్నట్టుగానో.. ఆయన ఊహించుకుంటున్నట్టుగానో.. ఏదీ సానుకూలంగా జరుగుతుందని భావించే పరిస్థితి ఇప్పుడు లేదు. తాజాగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ఎందుకంటే.. ఆయన అనుకున్న విధంగా అయితే.. ఈ నిరసన సాగలేదు. పైగా గతంలో వైసీపీ పాలనలో పదవులు పొందినవారే.. ఇప్పుడు తీవ్ర విమర్శలతో చెలరేగిపోయారు. జగన్ నేరచరిత్ర ఇదీ అంటూ.. మాటలతో యుద్ధం ప్రకటించారు.వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసే నిరసనలకు.. మంచి ఫలితాలు ఆశించడం పార్టీలకు తప్పుకాదు. అయితే.. ఈ విష యంలో ఆచి తూచి అడుగులు వేయాలి. సమయం, సందర్భం కూడా చూసుకోవాలి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏమీ అమలు చేయడం లేదనే అనుకున్నా.. ప్రజల్లో ఇంకా అలాంటి ధోరణి కనిపించడం లేదు. "చంద్రబాబు ఉన్నారు.. చేస్తారు.. పవన్ కల్యా ణ్ ఉన్నాడు.. చేయిస్తాడు" అనే ఆశ సజీవంగా ఉందన్న విషయం తరచుగా వినిపిస్తూనే ఉంది. పైగా.. కళ్ల ముందు కూటమి చేసిన రహదారుల బాగుచేత, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ పరీక్షలు.. వంటివి కనిపిస్తున్నాయి. సో.. ఈ నేపథ్యాన్ని జగన్ ఎక్కడో మిస్ అయ్యారు.ప్రజల నాడినిపట్టుకుని వారికి అనుకూలంగా పనిచేసిన పార్టీనే ప్రజల మధ్య ఉంటుంది. ప్రజలు కూడా అంగీకరిస్తారు. ఈ విషయంలో జగన్ పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్న అంశాలను పట్టుకుని.. వాటిపై ఆయన పోరాటాలకు దిగితే..కొంతమేరకైనా సింపతీ దక్కి ఉండేది. కానీ, అలా చేయలేదు. ఏడాది అయింది.. సూపర్ సిక్స్ అమలు చేయలేదన్న ఏకైక వాదనను తెరమీదికి తీసుకువచ్చారు. ఇది అట్టర్ ఫ్లాప్ అయింది. సాధారణ ప్రజలు కూడా పట్టించుకునే తీరిక లేకుండా పోయింది. ఎవరూ కలిసిరాలేదు. వైసీపీ నాయకులు చేసిన నిరసనలు రికార్డు కూడా చేరలేదు.మరోవైపు.. రాష్ట్రంలో ఎన్నికల ఫలితం వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో కూటమి పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నాయి. ఇదేసమయంలో వైసీపీని ఏకేశాయి. దీనికి కారణం.. జగన్ ఇచ్చిన పిలుపే. అంతేకాదు.. కూటమి బలంతో పోల్చి నప్పుడు వైసీపీ బలం ఇప్పుడు చాలా వరకు తక్కువగానే ఉంది. అటు మీడియా పరంగా.. ఇటు నాయకుల పరంగా కూడా.. వైసీపీకి ఎదురు దెబ్బలు ఇంకా మానలేదు. ఈ క్రమంలో జగన్ అలివిమీరిన చింతనతో చేపట్టే కార్యక్రమాలకు ఇకనైనా బ్రేకులు వేయాలి. ప్రజల ఆమోదం పొందేలా వ్యవహరించాలి. అప్పుడు మాత్రమే ఆయన చేపట్టే నిరసనలకు, ఆయనకు కూడా విలువ ఉంటుందని అంటున్నారు పరిశీలకులు.

# కనీస జీతం 61వేల 960

కడప, జూన్ 6 వాళ్ల జీతం కూడా తగ్గకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించి పోస్టుల రేషనలైజేషన్ కు సంబంధించి విచారణకు డిమాండ్లు వస్తున్నాయి. జాతీయ వైద్య కమిషన్ సలహాదారుడిగా డాక్టర్ శ్రీహరిబాబు నియమితమయ్యారు. ప్రభుత్వం హెల్త్ ఎడ్యుకేటర్ల హోదాను వైద్య మరియు ఆరోగ్య శాఖలో మార్చింది. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒప్పంద లెక్చరర్ల సేవలను ప్రభుత్వం పునరుద్ధరణ చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలలో ఇప్పటికే పని చేస్తున్న 39 ఒప్పంద లెక్చరర్స్ తో పాటు 116 వర్క షాప్ సిబ్బంది సేవలను కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం వీళ్ళ సేవలను జూన్ 1, 2025 నుంచి ఏప్రిల్ 30, 2026 11 నెలలపాటు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సర్వీస్ ను పొడిగిస్తూ ప్రభుత్వం వీరికి నెలకు రూ.61,960 జీతం చెల్లించేలాగ ఉత్తర్వులు జారీ చేసింది.నిజానికి డైరెక్టరేట్ వీరి జీతాన్ని రూ.54,060 కి తగ్గించేందుకు ప్రతిపాదనలను పంపించింది. అయితే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లెక్చలర్ల అభ్యర్థన మేరకు వారి జీతం తగ్గకుండా పూర్తి చర్యలు తీసుకున్నట్లు పాలిటెక్నిక్ ఆల్ కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. అధ్యాపకుల సంఘాలు పాలిటెక్నిక్ లెక్చర్ వల్ల పోస్టుల రేషనాలైజేషన్పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ పోస్టులకు సంబంధించి హేతుబద్ధీకరణ సరిగ్గా జరగలేదని ఈ సంఘాలు ఆరోపిస్తున్నాయి. వీటిపై సరైన విచారణ జరపాలని గౌరవాధ్యక్షుడు వంటేరు శ్రీనివాసరెడ్డి.ఈ క్రమంలో ఆయన విద్యార్థుల సంఖ్యను పరిగణ లోకి తీసుకోకుండానే కొన్ని కాలేజీ లలో అవసరం లేకుండానే పోస్టులు ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం కడప జిల్లా సింహాద్రిపురం పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ కూడా అక్కడ ముగ్గురు ఫిజిక్స్ లెక్చరర్స్ ను కేటాయించారు అని తెలిపారు.

# జీవీఎంసీ భేటీలో ఉద్రిక్తత

విశాఖపట్నం,విశాఖ జీవీఎంసీ సర్వసభ్య సమావేశం జరిగిం ది. మేయర్గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైన తర్వాత జరు గుతున్న తొలి సమావేశం కావడం, అంతేకాకుండా కౌన్సిల్ లో ఇంతవరకూ విపక్షంగా ఉన్న కూటమి అధికారపక్షంగా, అధికారపక్షమైన వైసీపీ విపక్షంగా వ్యవహరించనుండడం తో సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం కోసం ఇప్పటికే 27 అంశాలతో అజెండాను తయారుచేసి సభ్యు లకు అందజేశారు. టేబుల్ అజెండాగా మరి కొన్ని అంశా లను కౌన్సిల్లో చర్చకు పెట్టే అవకాశం ఉంది. వైసీపీ హయాంలో జీవీఎంసీలో జరిగిన అవినీతి, అక్రమా లను కూటమి సభ్యులు సభలో బయట పెట్టే అవకాశం ఉంది. ముఖ్యంగా జీవీఎంసీకి పూర్తి స్థాయిలో కమిషనర్ నువ్వు ఏర్పాటు చేయాలనీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సమావేశం లో ఉద్రిక్తత ఏర్పడింది.

# అరికాళ్ళలో మంటగా అనిపిస్తుందా.. ఈ విషయాలు తెలుసుకోండి..



పాదాల అరికాళ్ళలో మంట అనేది ఒక సాధారణ సమస్య. ఇది చాలా మందిని ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య ఒక పాదంలో లేదా రెండింటిలోనూ అనిపించవచ్చు. కొన్నిసార్లు ఈ సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెరుగుతుంది. ఈ సమస్య ఎక్కువ కాలం కొనసాగితే అది తీవ్రమైన వ్యాధికి సంకేతం కావచ్చు. చాలా సార్లు ప్రజలు పాదాలలో మంటను వేడితో ముడిపెట్టి నిర్లక్ష్యంగా ఉంటారు. కానీ, పాదాలలో మంట ఎందుకు వస్తుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. తద్వారా దానిని సులభంగా వదిలించుకోవచ్చు.ఈ సమస్యకు మధుమేహం ప్రధాన కారణం కావచ్చు. కొన్నిసార్లు శరీరంలో విటమిన్ బి12 లేకపోవడం, అధిక ఆల్కహాల్ తీసుకోవడం, థైరాయిడ్ సమస్య, కీమోథెరపీ కూడా దీనికి కారణం కావచ్చు. నరాలు బలహీనంగా ఉన్నప్పుడు, అరికాళ్ళలో మంట, తిమ్మిరి, జలదరింపు అనుభూతి కలుగుతుంది. పాదాలలో మంటకు మరొక సాధారణ కారణం అథ్లెట్స్ ఫుట్ అని పిలువబడే ఫంగల్ ఇన్ఫెక్షన్. పాదాలు అధికంగా చెమట పట్టినప్పుడు, శుభ్రతను జాగ్రత్తగా తీసుకోనప్పుడు ఇది సంభవిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ మురికి లేదా తడిగా ఉన్న సాక్స్, మూసి ఉన్న బూట్లు, స్విమ్మింగ్ పూల్స్ లేదా బాత్రూమ్ వంటి బహిరంగ ప్రదేశాల నుండి వ్యాపిస్తుంది. ఇది దురద, మంట, ఎర్రటి దద్దుర్లు, కొన్నిసార్లు చర్మంలో దుర్వాసనకు కారణమవుతుంది. శుభ్రత లేకపోవడం వల్ల పాదాలలో మంట కూడా వస్తుంది.మీ శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా లేకపోతే, పాదాలలో మంట అనుభూతి కలుగుతుంది. ఇది ముఖ్యంగా గుండె సమస్యలు ఉన్నవారిలో లేదా ఎక్కువసేపు కూర్చునే లేదా నిలబడేవారిలో కనిపిస్తుంది. రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల, పాదాల కణాలకు తగినంత ఆక్సిజన్ అందదు. దీనివల్ల మంట, అలసట వస్తుంది. కొన్ని లోషన్లు, సబ్బులు లేదా రసాయనాలు కూడా చర్మం చికాకుతో పాటు ఎరుపు, వాపు లేదా బొబ్బలు సంభవించవచ్చు.జీవనశైలి:పాదాలలో మంటను నివారించడానికి, ముందుగా జీవనశైలి, ఆహారాన్ని మెరుగుపరచుకోవడం అవసరం. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోండి. సిరల్లో రక్త ప్రవాహం బాగా ఉండేలా విటమిన్ బి12 పుష్కలంగా ఉండేలా చూడండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ముఖ్యంగా బూట్లు, సాక్స్‌ల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. తేలికైన, కాటన్ సాక్స్ ధరించండి. పాదాలను ఎక్కువసేపు తడిగా ఉంచవద్దు.ఇంటి నివారణలు :పాదాలలో మంటను తగ్గించడానికి మీరు కొన్ని ఇంటి నివారణలను కూడా తీసుకోవచ్చు. గోరువెచ్చని నీటిలో రాతి ఉప్పుని కలిపి పాదాలను నానబెట్టడం, కలబంద జెల్ రాయడం, కొబ్బరి నూనె లేదా ఆవ నూనెతో తేలికపాటి మసాజ్ చేయడం వంటివి చేయవచ్చు. దీనితో పాటు, ఆపిల్ సైడర్ వెనిగర్, పసుపు కూడా సిరల వాపును తగ్గించడంలో సహాయపడతాయి. చల్లటి నీటిలో పాదాలను ముంచడం కూడా తక్షణ ఉపశమనం ఇస్తుంది, కానీ సమస్య పునరావృతమైతే వైద్యుడిని సంప్రదించడం అవసరం. పాదాలలో మంట కొనసాగితే, నడవడానికి ఇబ్బంది కలిగిస్తుంటే లేదా మంటతో పాటు వాపు, గాయాలు ఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# వ్యాధులు సంక్రమించే కాలం.. జర జాగ్రత్త



ముందు జాగ్రత్త అవసరంవర్షా కాలంలో పరిసరాల అపరిశుభ్రత కాస్త ఎక్కువగానే కనిపిస్తుంది. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాక శుభ్రమైన నీటిని, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను తీసుకోవడం వంటి ముందు జాగ్రత్త చర్యలతో వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు. వర్షాకాలంలో ప్రధానంగా కలుషిత నీటిని తాగడం వల్ల, పారిశుధ్య సమస్యలతో ఈగలు, దోమలు వృద్ధి చెంది వ్యాధులు వచ్చేందుకు కారణమవుతాయి. ఈ సీజన్‌లో మలేరియా, డెంగీ, టైఫాయిడ్, డయేరియా, హెపటైటిస్ ఏ, ఈ వంటి వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. (హైదరాబాద్)టైఫాయిడ్సాల్మోనెల్లా అనే జాతి బ్యాక్టీరియా ద్వారా టైఫాయిడ్ జ్వరం వ్యాపిచెందుతుంది. తీవ్రమైన జ్వరం, కడుపులో నొప్పి, వాంతులు, టైఫాయిడ్ ప్రాథమిక లక్షణాలు. తరచూ చేతులను శుభ్రంగా కడుక్కునే వారికి బ్యాక్టీరియా ప్రబలే ప్రమాదం చాలా తక్కువ. కలుషిత నీటిని సేవిస్తే టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉంది. వర్షాకాలంలో నీటిని వేడి చేసి చల్లార్చిన అనంతరం తాగితే మంచిది. బాగా ఉడికిన పదార్థాలను తినాలి. అపరిశుభ్రమైన పచ్చి కూరగాయలను, పండ్లను తినడం మంచిది కాదు.వాంతులు, విరోచనల ద్వారా శరీరంలోని నీరు బయటకు వెళ్లిపోవడాన్ని డయేరియా అంటారు. ఆహారనాళంలో ఈకోలి బ్యాక్టిరియా చేరడంతో ఇన్‌ఫెక్షన్‌తో డయేరియా వస్తుంది. అపరిశుభ్రమైన నీరు, సరిగ్గా ఉడకని ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా వచ్చే అవకాశం ఉంది. కడుపు నొప్పితో పాటు నీళ్ల విరేచనాలు, వాంతులు, జ్వరం ఈ వ్యాధి లక్షణాలు. ఎంటమిబా ఇస్టోలిటికా అనే సూక్ష్మ పరాన్న జీవి వల్ల పేగు వ్యాధి సంక్రమిస్తుంది. విరోచనాలవడం, కడుపులో వికారంగా ఉండడం, బరువు తగ్గడం వంటివి దీని లక్షణాలు. అపరిశుభ్ర ఆహార పదార్థాలు, నీటిని తీసుకోవడం ద్వారా వ్యాధి సోకే అవకాశాలున్నాయి. క్లోరిన్ నీళ్లతో అవిూబాని?ట్టలు అంతరించవు. ఉప్పు నీటిని వియోగించడం మంచిది.మలేరియా వర్షాకాలంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధుల్లో ప్రధానమైనది మలేరియా. నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో ఆడ ఎనాఫిలస్ దోమలు బాగా వృద్ధి చెంది అవి కుట్టినప్పుడు మలేరియా వ్యాధి సంక్రమిస్తుంది. దోమలను నియంత్రిస్తే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు. ఇళ్లలో దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ ఉపయోగించాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.డెంగీ ప్రాణాల మీదకు వచ్చే దాక డెంగీ జ్వరం తెలియదు. ఇది టైగర్ దోమకాటుతో సంక్రమిస్తుంది. తీవ్రమైన జ్వరం, ఒంటిపై దద్దులు, ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గిపోవడం వంటి లక్షణాలు వస్తే డెంగీ వ్యాధిగా నిర్ధారణ చేసుకోవాలి. దోమలను నియంత్రిస్తే ఈ వ్యాధిని కూడా అరికట్టవచ్చు. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్త, మురుగునీరు ఉండకుండా జాగ్రత్త వహించాలి.కలరా లైబ్రియోకలరే అనే బ్యాక్టీరియా ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఈ బ్యాక్టీరియా ఉన్న ఆహార పదార్థాలను తిన్నా, నీటిని తాగినా, వ్యాధి సోకిన వ్యక్తుల మల పదార్థాల ద్వారా బ్యాక్టీరియా విస్తరించినా ఈ వ్యాధి వస్తుంది. చేపలు, రొయ్యలు, సీ ఫుడ్స్ తీసుకున్న వారిలో కూడా ఈ వ్యాధిసోకే అవకాశాలు ఉన్నాయి. వాంతులు, విరోచనలు, జ్వరం, నీరసం వంటివి ఈ వ్యాధి లక్షణాలు. పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకుంటే ఈ వ్యాధిని నియంత్రించవచ్చు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుతాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చెత్తలేకుండా జాగ్రత్త వహించాలి. కాచి చల్లార్చిన వాడబోసిన నీటిని తాగాలి. దోమలు దరిచేరకుండా పరిశుభ్రతను పాటించాలి. ఇండ్లల్లో నీటిని ఎక్కువ రోజులు నిలువ ఉంచుకోకూడదు. దోమలు వ్యాపించకుండా డీడీటీ పౌడర్‌ను వాడాలి. చేతులను శుభ్రం చేసిన అనంతరమే ఆహారాన్ని భుజించాలి. కొబ్బరి బొండాలు, టైర్లు, ట్యూబ్‌లు ఇంటి పరసర ప్రాంతాల్ల నిలువ ఉండకుండా జాగ్రత్తలు వహించాలి



# ఉదయం ఖాళీ కడుపుతో 2 అంజీర పండ్లు తింటే.. 5 అద్భుతమైన ప్రయోజనాలు..



అంజీర పండులో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీనికి ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానం ఉంది. ఉదయం ఖాళీ కడుపుతో రెండు అంజీర్ పండ్లు తింటే మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో ఆరోగ్య సమస్యలను తొలగించడంలో సహాయపడే అనేక లక్షణాలు ఉన్నాయని చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో రెండు అంజీర పండ్లను తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..జీర్ణవ్యవస్థను బలపరుస్తుందిఅంజీర పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. ప్రేగులను శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో అంజీర్ పండ్లను తినడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు కూడా తొలగిపోతాయి. ఇది కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది.బరువు నియంత్రణ అంజీర పండ్లలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. బరువు తగ్గాలని అనుకునే వారికి ఈ పండు సహాయపడుతుంది.గుండె ఆరోగ్యం అంజీర పండ్లలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.డయాబెటిస్ నియంత్రణ అంజీర పండ్లలో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో అంజీర పండ్లను క్రమం తప్పకుండా తింటే డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది.చర్మం, జుట్టుకు ప్రయోజనకరంఅంజీర పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా మారుస్తాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. కొత్త జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

# మీకు పైల్స్ ఉంటే.. పొరపాటున కూడా వీటిని తినకండి..



పైల్స్ లేదా మూలవ్యాధి చాలా మందిని ఇబ్బంది పెట్టే ఒక సాధారణ సమస్య. ఈ వ్యాధితో బాధపడేవారికి మలద్వారం చుట్టూ వాపు, నొప్పి ఉంటుంది. పైల్స్ వచ్చినప్పుడు మలవిసర్జన సమయంలో నొప్పి, దురద, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యతో బాధపడేవారు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే, కొన్ని ఆహారాలు మలబద్ధకాన్ని పెంచుతాయి. పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. పైల్స్ లేదా మూలవ్యాధి చాలా మందిని ఇబ్బంది పెట్టే ఒక సాధారణ సమస్య. ఈ వ్యాధితో బాధపడేవారికి మలద్వారం చుట్టూ వాపు, నొప్పి ఎక్కువగా ఉంటుంది. పైల్స్ వచ్చినప్పుడు మలవిసర్జన సమయంలో నొప్పి, దురద, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యతో బాధపడేవారు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే, కొన్ని ఆహారాలు మలబద్ధకాన్ని పెంచుతాయి. పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి.ఈ వ్యాధి ప్రధానంగా ఆహారపు అలవాట్ల వల్ల వస్తుంది. మలబద్ధకం వల్ల మలవిసర్జన చేయడంలో ఇబ్బంది కలుగుతుంది. ఎక్కువ శక్తిని ఉపయోగించాల్సి వస్తుంది. దీనివల్ల మూలధనం మరింత ఉబ్బి నొప్పి పెరుగుతుంది. అందువల్ల, మూలధనంతో బాధపడేవారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం చాలా ముఖ్యం.పైల్స్ రోగులు ఫైబర్, నీరు, సహజ లూబ్రికేషన్ ఉన్న ఆహార పదార్థాలను తినాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇది మలాన్ని మృదువుగా చేస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. పైల్స్ రోగులు ఏమి తినాలో? ఏమి తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వారు ఏ ఆహారాలకు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం...పైల్స్ ఉన్న వారు స్పైసీ ఫుడ్ నివారించాలి. ఎందుకంటే ఇవి పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. స్పైసీ ఫుడ్ జీర్ణవ్యవస్థను చికాకుపెడుతుంది. ఇది పైల్స్ వాపును పెంచుతుంది. నొప్పి, దురదను పెంచుతుంది.ప్రాసెస్డ్ ఫుడ్ జంక్ ఫుడ్ పిజ్జా, బర్గర్లు, చిప్స్, శుద్ధి చేసిన పిండి వంటి తక్కువ ఫైబర్ ఆహారాలు మలబద్ధకానికి కారణమవుతాయి. ఇవి మలాన్ని కఠినతరం చేస్తాయి. మల విసర్జనను కష్టతరం చేస్తాయి.అధిక ఉప్పు ఉన్న ఆహార పదార్థాలుపైల్స్ రోగులు ఎక్కువ ఉప్పు తినకూడదు. ఎందుకంటే ఉప్పు నీటిని పీల్చుకుని మలం గట్టిపడేలా చేస్తుంది. ఉప్పు, చక్కెర, డబ్బా ఆహారాలు పైల్స్ రోగుల ఆరోగ్యానికి హానికరం. అవి మలబద్ధకం సమస్యను పెంచుతాయి.మాంసం, అధిక ప్రోటీన్ మాంసం, అధిక ప్రోటీన్ ఆహార పదార్థాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల మలబద్ధకం వస్తుంది. ఇది పైల్స్ రోగులకు మంచిది కాదు.అరటి, జామకొన్ని పండ్లలో టానిన్ లేదా గట్టి ఫైబర్ ఉంటుంది. ఇవి మలబద్ధకాన్ని పెంచుతాయి. ఇవి మలాన్ని గట్టిగా చేస్తాయి. నొప్పి, వాపును పెంచుతాయి.పైల్స్ రోగులు ఏమి తినాలి?ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలుపైల్స్ తో బాధపడేవారు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినాలి. ఫైబర్ మలాన్ని మృదువుగా చేస్తుంది. ప్రేగు కదలికను సులభతరం చేస్తుంది. ఇది పైల్స్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. దీని కోసం మీరు ఓట్స్, బ్రౌన్ రైస్, కాయధాన్యాలు, మొక్కజొన్న, చిక్‌పీస్, ఆపిల్స్, బేరి, క్యారెట్లు, బ్రోకలీ, పాలకూర వంటి సాధారణ ధాన్యాలను తినవచ్చు. ఈ ఆహారాలలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.పండ్లు, కూరగాయలు కివి, బొప్పాయి, దోసకాయ, గుమ్మడికాయ వంటి తాజా పండ్లు, కూరగాయలలో నీరు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. అవి మలాన్ని మృదువుగా చేయడానికి, ఉబ్బరం తగ్గించడానికి సహాయపడతాయి.ప్రోబయోటిక్స్ పెరుగు, మజ్జిగ వంటి ప్రోబయోటిక్స్ కలిగిన ఆహారాలు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.నూనె ఆలివ్ నూనె లేదా అవిసె గింజల నూనె జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. ఇది ప్రేగులకు సున్నితత్వాన్ని అందిస్తుంది.నీరు, ద్రవాలు తగినంత నీరు, ఇతర ద్రవాలు తాగడం వల్ల మలబద్ధకం నివారించవచ్చు. గుర్తుంచుకోండి, ఫైబర్ అధికంగా ఉండే పండ్లు మీరు తగినంత నీరు తాగితేనే ప్రభావవంతంగా ఉంటుంది.

# ఆయుర్వేదం ప్రకారం, వీటిని పొరపాటున కూడా కలిపి తినకూడదు..

మనం చాలా సార్లు రుచి కోసం కొన్ని ఆహారాలను కలిపి తింటాము. అయితే, అవి శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. నెమ్మదిగా శరీరానికి హాని కలిగిస్తాయి. కాబట్టి, ఏయే ఆహారాలను కలిపి తినకూడదో.. ఎందుకు తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం..ఆయుర్వేదం ప్రకారం, వీటిని పొరపాటున కూడా కలిపి తినకూడదు.. ఆయుర్వేద నిపుణుల ప్రకారం, కొన్ని ఆహారాలను కలిపి తినకూడదు. ఎందుకంటే అవి శరీరంలో విషపదార్థాలుగా ఉత్పత్తి అవుతాయి. ఇది జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. అంతేకాకుండా అనేక వ్యాధులకు కూడా కారణమవుతుంది. కాబట్టి, పొరపాటున కూడా వీటిని కలిపి తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదని చెబుతున్నారు.పాలు – ఉప్పు పాలు చల్లగా, తీపిగా ఉంటాయి. ఉప్పు వేడిగా ఉంటుంది. కాబట్టి వాటిని కలిపి తినకూడదు. వాటిని కలిపి తినడం వల్ల చర్మంపై చెడు ప్రభావం ఉంటుంది. ఇది అలెర్జీలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలను కలిగిస్తుంది.పాలు – చేపలు ఆయుర్వేదం ప్రకారం, ఎట్టిపరిస్థితిలోనూ పాలు, చేపలు కలిపి తినకూడదు. ఇవి రెండూ వేర్వేరు స్వభావాలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, చేపలు వేడిగా ఉంటాయి. పాలు చల్లగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో వాటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో విషం ఏర్పడుతుంది. ఇది చర్మ వ్యాధులు, అలెర్జీలు, తామరకు కూడా కారణమవుతుంది.పండ్లు – పాలు ఆయుర్వేదం ప్రకారం.. పండ్లు, పాలు కలిపి తినకూడదు. ముఖ్యంగా పుల్లని పండ్లను అస్సలు తినకూడదు. జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తాయి. ఇది గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను కలిగిస్తుంది.గోరువెచ్చని నీరు తేనె తరచుగా కొంతమంది కడుపు నొప్పిని తగ్గించడానికి గోరువెచ్చని నీటిలో తేనె కలిపి తాగుతారు. అయితే, ఇలా తీసుకోవడం మంచిది కాదు. ఆయుర్వేదంలో గోరువెచ్చని నీరు/టీ/పాలతో తేనె తీసుకోవడం నిషేధం. తేనెను ఎప్పుడూ వేడి చేయకూడదు. వేడి చేసినప్పుడు అది విషంలా మారుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది.తేనె – నెయ్యి తేనెను నెయ్యితో కూడా తినకూడదు. నెయ్యి తేనెను సమాన పరిమాణంలో కలిపి తీసుకుంటే, అది శరీరానికి విషపూరితం కావచ్చు. ఇది శరీరంలో టాక్సిన్ ఏర్పడటానికి, అసమతుల్యతకు దారితీస్తుంది. కాబట్టి, వీటిని కలిపి తీసుకోకండి.





# సినిమా



# బాబోయ్ ఏంటి ఈ స్పీడ్... 'ఓజీ'ని చుట్టేశారా?



పవన్ కళ్యాణ్ 2024 ఎన్నికల ముందు రాజకీయ సమీకరణాల కోసం, జనసేన పార్టీని బలోపేతం చేయడం కోసం ఏడాదికి పైగా సినిమాల షూటింగ్స్‌కు దూరంగా ఉన్నాడు. ఎన్నికల్లో గెలిచి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో దాదాపు ఏడాది పాటు షూటింగ్స్‌కు దూరంగా ఉన్నాడు. మొత్తంగా రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న హరి హర వీరమల్లు, ఓజీ సినిమాల షూటింగ్స్‌ను ఎట్టకేలకు ముగించేందుకు పవన్ నడుం భిగించాడు. ఎప్పుడు డేట్లు ఇచ్చాడో ఏమో కానీ ఇటీవలే వీరమల్లు సినిమా షూటింగ్ పూర్తి అయింది అంటూ చిత్ర యూనిట్ సభ్యులు ప్రకటించారు. ఈ నెలలో సినిమాను విడుదల చేసేందుకు డేట్ కూడా ఫిక్స్ చేశారు. వీఎఫ్ఎక్స్ వర్క్ ఆలస్యం కారణంగా సినిమాను ఈ నెలలో విడుదల చేయడం లేదు. వచ్చే నెలలో పవన్ కళ్యాణ్ వీరమల్లు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో పవన్ ఓజీ సినిమాకు సంబంధించిన సర్‌ప్రైజింగ్ విషయం మీడియా సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న అనధికారిక సమాచారం ప్రకారం ఓజీ సినిమా షూటింగ్ ముగింపు దశకు వచ్చింది. గత నెలలో ముంబైలో జరిగిన కీలక షెడ్యూల్‌తో సినిమా మెజార్టీ పార్ట్ షూటింగ్‌ను ముగించిన దర్శకుడు సాహో సుజీత్ మరో షెడ్యూల్‌తో మొత్తం పూర్తి చేయబోతున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఏపీలో ఓజీ సినిమాకు సబంధించిన చివరి షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. వారం నుంచి పది రోజుల పాటు సాగే ఆ షెడ్యూల్‌తో మొత్తం షూటింగ్ పూర్తి కానుందట. సాహో సినిమాను చాలా ఏళ్ల పాటు తీసిన సుజీత్ ఓజీ సినిమాను మాత్రం ఇంత తక్కువ సమయంలోనే ముగించడం విడ్డూరంగా ఉంది అంటూ అంతా కూడా ముక్కున వేలు వేసుకుంటున్నారు. వీరమల్లు సినిమా షూటింగ్ పూర్తి అయింది అంటూ అధికారిక ప్రకటన వచ్చిన సమయంలో చాలా మంది షూటింగ్‌ను చుట్టేశారా... సీరియస్‌గా ఇతర సినిమాల మాదిరిగా చేశారా అంటూ అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పుడు ఓజీ విషయంలోనూ చాలా మంది అదే అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు. సాహో వంటి యాక్షన్ సినిమాను ప్రేక్షకులకు అందించిన సుజీత్ తో పవన్ కళ్యాణ్ సినిమా అనగానే అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు సుజీత్ ఈ సినిమాను చేయాలని భావించాడు. కానీ పవన్ కళ్యాణ్ డేట్ల సర్దుబాటు విషయంలో తలెత్తిన ఇబ్బందుల కారణంగా సుజీత్ రాజీ పడుతూ రావాల్సి వచ్చిందని తెలుస్తోంది. అందుకే చాలా సన్నివేశాలు రాజీ పడుతూ, సింగిల్ టేక్‌కి ఓకే చెప్పి షూటింగ్ ముగింపు దశకు తీసుకు వచ్చి ఉంటాడు అంటూ చాలా మంది సోషల్ మీడియా జనాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలా సినిమాల షూటింగ్స్‌ను చుట్టేస్తే సినిమాలను జనాలు చూస్తారా.. అసలు సినిమాలకు బిజినెస్ అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పవన్ ఫ్యాన్స్ మాత్రం ఈ రెండు సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# గ్లింప్స్ తోనే ట్రేడ్ వర్గాల్లో మంచి డిమాండ్

కలర్ ఫోటో, బేబీ లాంటి కల్ట్ సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్న బ్లాక్ బస్టర్ నిర్మాత, డైరెక్టర్ సాయి రాజేష్, ఇప్పుడు ఓ కొత్త ప్రాజెక్టు కోసం ప్రముఖ నిర్మాత రాజౌతో జతకట్టాడు. వీరిద్దరూ కలిసి రీసెంట్ గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. కిరణ్ అబ్బవరం హీరోగా, శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, గ్లింప్స్ రీసెంట్ గానే రిలీజయ్యాయి. చెన్నై లవ్ స్టోరీ టైటిల్ తో రూపొందనున్న ఈ సినిమా గ్లింప్స్ తోనే ఆడియన్స్ ను బాగా ఎట్రాక్ట్ చేసింది. చెన్నై లవ్ స్టోరీ అనౌన్స్‌మెంట్, దాని కాన్సెప్ట్ మరియు మణిశర్మ సౌండ్ ట్రాక్ వల్ల చెన్నై లవ్ స్టోరీ అందరినీ ఆకట్టుకుంది. ఇంకా చెప్పాలంటే ఈ సినిమాను మణిశర్మ మ్యూజిక్ చాలా ప్లస్. ఆయన తన మ్యూజిక్ తో ఎంతోమంది ఫ్యాన్స్ ను సంపాదించుకున్నారు. మెలోడీ బ్రహ్మగా పిలవబడే మణిశర్మకు బాగా ఆయనకెంతో ఇష్టమైన లవ్ స్టోరీకి మ్యూజిక్ అందిస్తుండటంతో చెన్నై లవ్ స్టోరీ తప్పకుండా చార్ట్ బస్టర్ ఆల్బమ్ అవుతుందని అందరూ ఆశిస్తున్నారు. బేబీ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాతో సాయి రాజేష్, రాజౌ మరో కల్ట్ కథ కోసం తొందర పడకుండా రెండేళ్ల పాటూ మంచి కథ కోసం వెయిట్ చేసి ఇప్పుడు దాన్ని పట్టాలెక్కిస్తున్నారు. చెన్నై లవ్ స్టోరీ గ్లింప్స్ చూస్తుంటే బేబీ



టీమ్ నుంచి ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ రాబోతున్న ఫీలింగే వస్తోంది. రీసెంట్ గా రిలీజైన గ్లింప్స్ సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పాటూ సినిమాపై అంచనాలను కూడా బాగా పెంచేసింది. దానికి తోడు, సాయి రాజేష్, రాజౌ కాంబినేషన్ కు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి డిమాండ్ ఉండటంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి ఆసక్తి నెలకొంది.


# రీరిలీజ్ కు రెడీ అయిన మరో టాలీవుడ్ క్లాసిక్



ఇప్పుడు టాలీవుడ్ లో రీరిలీజుల ట్రెండ్ విపరీతంగా పెరిగిపోయింది. కేవలం హిట్టు సినిమాలను మాత్రమే కాకుండా ఓ మాదిరిగా నిలిచిన సినిమాలను కూడా రీరిలీజ్ చేసి రచ్చ చేస్తున్నారు. తెలుగులో ఇప్పటికే పలు సినిమాలు రీరిలీజ్ అవగా, వాటిలో కొన్ని సినిమాలు రికార్డులు కూడా సృష్టించాయి. రీరిలీజై టాప్ కలెక్షన్లు వసూలు చేసిన సినిమాగా పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ టాప్ లో ఉంది. అయితే ఇప్పుడు టాలీవుడ్ లో మరో సినిమా రీరిలీజ్ కు రెడీ అయింది. పదమూడేళ్ల కిందట రిలీజై టాలీవుడ్ అండర్ రేటెడ్ క్లాసిక్ హిట్స్ లో ఒకటిగా నిలిచిన అందాల రాక్షసి సినిమా ఇప్పుడు రీరిలీజ్ కు సిద్ధమవుతోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నవీన్ చంద్ర, రాహుల్ రవీంద్రన్, లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ సినిమా తెలుగు ఆడియన్స్ గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అయితే ఈ సినిమా రిలీజ్ అయిన టైమ్ లో థియేటర్లలో పెద్దగా ఆదరణ దక్కించుకోలేదు కానీ ఆ తర్వాత మాత్రం క్లాసిక్ గా మారింది. ఈ సినిమాతోనే లావణ్య త్రిపాఠి హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. అందాల రాక్షసి సినిమాను జూన్ 13న రీరిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. భిన్నమైన లవ్ స్టోరీ, లోతైన ఎమోషన్స్ తో ఆడియన్స్ మనసులో నిలిచిపోయేలా డైరెక్టర్ హను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించాడు. ఈ సినిమాకు రధన్ మ్యూజిక్ అందించగా, ఈ సినిమాలోని పాటలన్నీ సూపర్‌హిట్ నిలిచాయి. అప్పట్లో థియేటర్లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన అందాల రాక్షసి ఈ సారి రీరిలీజ్ తో ఎలాంటి రెస్పాన్స్ ను అందుకుంటుందో చూడాలి.

# 'వీరమల్లు' రిలీజ్ డేట్.. ఓటీటీ సంస్థ

పవన్ కళ్యాణ్ లేటెస్ట్ మూవీ హరిహర వీరమల్లు విడుదల మరోసారి వాయిదా పడుతుందని కొద్ది రోజులుగా టాక్ వినిపిస్తున్న విషయం తెలిసిందే. జూన్ 12వ తేదీన రిలీజ్ చేస్తామని ఇప్పటికే ప్రకటించినా.. అది జరిగేలా లేదు. దీంతో పవన్ ఫ్యాన్స్ కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా లేట్ అయిందని కామెంట్స్ పెడుతున్నారు. అయితే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ లో జాప్యం కావడం వల్లే సినిమా ఇప్పుడు వాయిదా పడిందని క్లియర్ గా తెలుస్తోంది. కానీ ఓటీటీ డీల్ విషయంలో అమెజాన్ ప్రైమ్ వీడియో ఏం చేస్తుందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే అమెజాన్ ప్రైమ్.. హరిహర వీరమల్లు డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఓటీటీ డీల్ ఫిక్స్ అయ్యాకనే.. వీరమల్లు మేకర్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు.




ఇప్పుడు వాయిదా వేస్తే అమెజాన్ ప్రైమ్ వీడియో అదే డీల్ ను కొనసాగిస్తుందని చెప్పలేం. ఎందుకంటే రిలీజ్ స్లాట్స్ ను చూసుకునే డీల్ ఫిక్స్ చేస్తాయి ఓటీటీలు. అయితే నిర్మాత ఏ ఎం రత్నం.. అమెజాన్ ప్రైమ్ నిర్వాహకులతో ఇటీవల చర్చించినట్లు తెలుస్తోంది. వీరమల్లు రిలీజ్ విషయంపై మాట్లాడుకున్నారట. సమావేశంలో ఏం డిస్కస్ చేసుకున్నారో తెలియదు కానీ.. విడుదల తేదీపై ఓ నిర్ణయానికి వచ్చేశారని టాక్. జూలై 4వ తేదీ లేదా జూలై 18వ తేదీల్లో ఒకటి డేట్ ను ఫైనల్ చేయనున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో నిర్మాత రత్నం.. మరికొద్ది గంటల్లో ప్రెస్ మీట్ పెట్టనున్నారట.ప్రెస్ మీట్ లో వీరమల్లు మూవీ గురించి మాట్లాడి.. కొత్త రిలీజ్ తేదీని రత్నం ప్రకటిస్తారని తెలుస్తోంది. మొత్తానికి ఈరోజు విడుదలపై క్లారిటీ రానుందని సమాచారం. ఏ తేదీని ఫిక్స్ చేస్తారో చూడాలి. అయితే జూలై 4వ తేదీన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మూవీ రిలీజ్ కానుంది. దాంతోపాటు మరిన్ని సినిమాల రిలీజ్ లూ ఉన్నాయి. ఇక వీరమల్లు విషయానికొస్తే.. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించగా.. ఏ ఎం రత్నం నిర్మాతగా వ్యవహరించారు. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించారు. బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. మరి హరిహర వీరమల్లు మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.



# 'పెద్ది అప్డేట్... నైట్ జాయిన్ అయిన చరణ్

రామ్ చరణ్ ఈ ఏడాది ఆరంభంలో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు గేమ్ ఛేంజర్ సినిమాతో వచ్చిన విషయం తెల్సిందే. గేమ్ ఛేంజర్ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచినా కూడా మెగా ఫ్యాన్స్ అంతా చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'పెద్ది'. ఈ సినిమాను బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు. సుకుమార్ శిష్యుడు అయిన బుచ్చిబాబు మొదటి సినిమా ఉప్పెనతో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. గురువుకు తగ్గ శిష్యుడు అనిపించుకున్న బుచ్చిబాబు ఉప్పెన సినిమా తో వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించిన విషయం తెల్సిందే. ఉప్పెన సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న బుచ్చిబాబు ప్రస్తుతం పెద్ది సినిమాను భారీ అంచనాల నడుమ రూపొందిస్తున్నాడు. 'పెద్ది' సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన గ్లిమ్స్ అంచనాలు భారీగా పెంచాయి. సినిమా ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇటీవల సినిమాను 2026 మార్చిలో విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదల తేదీకి ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బ్యాక్ టు బ్యాక్ షెడ్యూల్స్ చేస్తున్నారు. మొన్నటి వరకు ఒక షెడ్యూల్ జరిగిన విషయం తెల్సిందే. ఆ షెడ్యూల్ పూర్తి చేసుకున్న మేకర్స్ వారం గ్యాప్ తో మరో భారీ షెడ్యూల్‌కి రెడీ అయ్యారు. ఈసారి నైట్ ఎఫెక్ట్‌లో షూటింగ్ జరుగుతుంది. గత నైట్ నుంచి రామ్ చరణ్ సైతం పెద్ది షూటింగ్‌లో జాయిన్ అయ్యాడని తెలుస్తోంది. పెద్ది సినిమాను పీరియాడిక్ డ్రామాగా రూపొందిస్తున్నారు. అప్పటి పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా చూపించడం కోసం భారీగా ఖర్చు చేసి సెట్టింగ్ వేయిస్తున్నారు. ప్రతి ఒక్కటీ అప్పటి సాంస్కృతి సాంప్రదాయాలను చూపించే విధంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. రామ్ చరణ్ సూపర్ హిట్ మూవీ రంగస్థలంలో ఎలా అయితే రఫ్ లుక్‌లో, మాస్ లుక్‌లో కనిపించాడో అలాగే ఈ సినిమాలోనూ కనిపించబోతున్నాడు. పల్లెటూరుకు చెందిన క్రీడాకారుడిగా రామ్ చరణ్ కనిపించబోతున్నాడు. ఆ ఆట.. ఈ ఆట అని కాకుండా అన్ని ఆటలను రామ్ చరణ్ ఈ సినిమాలో ఆడుతాడని తెలుస్తోంది. రామ్ చరణ్ లుక్ ఆకట్టుకుంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. మొదటి షెడ్యూల్‌లో కొన్ని రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్న జాన్వీ కపూర్ తిరిగి ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. నైట్ షెడ్యూల్‌లో రామ్ చరణ్, జాన్వీ కపూర్‌లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించబోతున్నారు. అంతే కాకుండా ఒక యాక్షన్ సన్నివేశాన్ని కూడా ఈ షెడ్యూల్‌లోనే చిత్రీకరిస్తారు అని తెలుస్తోంది. సినిమాలోని పాటలను అతి త్వరలోనే షూట్ చేయబోతున్నారు. ఇప్పటికే రెండు మూడు పాటలు ట్యూన్ చేశారని, త్వరలోనే ఆ పాటల చిత్రీకరణ కూడా ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. సినిమాను వచ్చే సమ్మర్‌లో సినిమా విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.



# రైతుల బహుళ ప్రయోజన గోడౌన్లను వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం: జూన్ 06 :రైతుల ఉత్పత్తులను నిల్వఉంచేందుకు నిర్మిస్తున్న బహుళ ప్రయోజన గోడౌన్లను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం భీమవరం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ సహకార అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులకు ప్రయోజనకరంగా ఉండే గోడౌన్ల నిర్మాణాలను త్వరితగతిర పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి మొదటి దశ కింద నాబార్డ్ 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 24 గోడౌన్లను మంజూరు చేసిందని, వీటిలో 14 గోడౌన్లు పూర్తయ్యాయన్నారు. 10 గోడౌన్లు పురోగతిలో ఉన్నాయన్నారు. పూర్తయిన 14 గోడౌన్లను పిఏసిఎస్ లకు అప్పగించడం జరిగిందన్నారు. ఇవి గిడ్డంగుల అభివృద్ధి మరియు నియంత్రణ సంస్థ రిజిస్ట్రేషన్ కోసం పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 122 పిఎసిఎస్ లకు గాను 121 పిఏసిఎస్ లను కంప్యూటరైజ్డ్ చేయడం జరిగిందన్నారు. ఈ వారంలో మిగిలిన ఒక్క పిఎసిఎస్ ని కూడా కంప్యూటరైజ్డ్ చేయడం జరుగుతుందన్నారు. నేషనల్ కోపరేటివ్ ఎక్స్పోర్ట్స్ లిమిటెడ్, భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్, నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ లిమిటెడ్ ఈ మూడు కొత్త బహుళ-రాష్ట్ర సహకార సంఘాలలో సభ్యత్వం తీసుకోవడానికి సొసైటీలను ప్రోత్సహించాలన్నారు. సభ్యత్వం పొందడం వలన సహకార సంఘాల ద్వారా వ్యవసాయ ఎగుమతులను ప్రోత్సహించడానికి, రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి మరియు "ఆత్మనిర్భర్ భారత్"కు మద్దతు ఇవ్వడానికి స్వదేశీ నాణ్యమైన విత్తన ఉత్పత్తిపై దృష్టి సారించవచ్చు అన్నారు. సేంద్రీయ రైతులకు మార్కెట్ యాక్సెస్ అందించడం మరియు ఉత్పత్తులపై రాబడిని పెంచడం లాభిస్తుందన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పిఏసిఎస్, డిసిసిబిల ద్వారా కౌలు రైతులకు రుణాలు అందించడానికి చర్యలు ప్రారంభించడం జరిగిందన్నారు. సేంద్రియ ఉత్పత్తులను వారంలో ఒకరోజు పీహెచ్సీల నందు అమ్మకాలకు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పీహెచ్సీలలో వారపు స్టాళ్లు సహజ, రసాయన రహిత ఆహారాన్ని ప్రోత్సహించడానికి మరియు రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇవి దోహదపడతాయన్నారు. భీమవరం ఏరియా హాస్పిటల్ నందు స్టాల్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా డీసీఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కోపరేటివ్ అధికారి ఎం.నాగరాజు, నాబార్డ్ డిడిఎం ఎల్.నిషాయంత్, మార్కెటింగ్ శాఖ ఏడి కే.సునీల్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.దేవానంద కుమార్, అగ్రికల్చర్ మార్కెటింగ్ డి.ఇ మల్లేశ్వరరావు, డిసిసిబి ఏజీఎం శంకర్ నారాయణ, వ్యవసాయ శాఖ ఏవో రమేష్ నాయుడు, డీసీఓ ఆఫీస్ సూపరింటెండెంట్ టి.హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం దృష్టికి వశిష్ట గోదావరిపై వంతెన నిర్మాణం

**ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ**

**పెదమల్లం, కోడేరు గ్రామాలలో పల్లేపల్లెకు... మన పితాని కార్యక్రమం విజయవంతం**

ఆచంట జూన్ 6 వశిష్ట గోదావరిపై కోడేరు నుంచి తూర్పుగోదావరి జిల్లా గన్నవరం గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం గడిచిన నేపథ్యంలో ఆయన వినూత్నంగా ఆచంట నియోజకవర్గంలో "పల్లె పల్లెకు.. మన పితాని" కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆచంట మండలం పెదమల్లం, కోడేరు గ్రామాలలో పర్యటించి అధికారులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులతో సమీక్షలు నిర్వహించారు. అయా గ్రామాల్లో బహిరంగ సమావేశాలు నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ వశిష్ట గోదావరిపై భారీ వంతెన నిర్మాణ ప్రతిపాదన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. ఇదే విధంగా పెద్దమల్లం పంచాయతీ పరిధి అనగారిలంక,అయోధ్య లంక గ్రామాలకు వంతెన నిర్మాణాలు కూడా చేపడతామని అన్నారు. పెదమల్లం కోడేరు గ్రామాలలో తాగునీరు,విద్యుత్తు డ్రైనేజీ తదితర సమస్యల పరిష్కారానికి చర్యలు చర్యలు తీసుకుంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు జవాబు దారీతనంగా పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రౌడీ రాజ్యం పోయి ప్రజా ప్రభుత్వం వచ్చిందని ప్రజలు కూడా భయం లేని బతుకు జీవిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అర్హత లేని వారికి కూడా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి సొమ్ములు దోచేసారని ఆయన ఆరోపించారు. కనీసం ఇళ్ళ పట్టాలు ఇచ్చే ముందు ఎంక్వైరీ కూడా చేయకపోవడం దారుణం అని అన్నార. జగన్ కాలనీలో సౌకర్యాల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలు మండల పరిషత్ నిధులు కూడా మళ్లించి దోచేసారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పార్టీ రహితంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులను నిర్వీర్యం చేసిందని కనీసం పంట కాలువలు బోదుల్లో తూడు కూడా తీయలేని దుస్థితి అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువలు పంట బోదెలు ఆధునికీకరణ చేపట్టామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారుల రాంగానే ల్యాండ్ టైటిలింగ్ నుంచి రూ 6000 పెంచామని మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నామని త్వరలోనే విద్యార్థులకు రైతులకు సొమ్ములు విడుదల చేస్తామని ఎమ్మెల్యే పితాని అన్నారు.

# డ్రోన్ కెమెరాలతో నైట్ బీట్

**నేరాల నియంత్రణ, చోరీల కట్టడికి వేగంగా అడుగులు**

**సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో నైట్ బీట్**

**పోలీసుల ఆదేశాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వినోద్ కుమార్ హెచ్చరిక**

మంగళగిరి,నేరాల నియంత్రణ, అసాంఘిక శక్తులను అణచివేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు మంగళగిరి పట్టణ పోలీసులు. సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో గురువారం రాత్రి పోలీసులు నైట్ బీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెయిన్ బజార్, గాలిగోపురం సెంటర్, టిడ్కో గృహ సముదాయం, రాజీవ్ గృహకల్ప ఏరియా, రత్నాల చెరువు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ తదితర ప్రాంతాల్లో సిఐ వినోద్ కుమార్ స్వయంగా డ్రోన్ కెమెరాల సాయంతో బీట్ నిర్వహించారు. డ్రోన్ కెమెరాలను ఎగుర వేసి అనుమానిత వ్యక్తులను గుర్తించి విచారించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు రాత్రి కొనసాగుతుందని తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించినా, సైలెన్సర్లు తీసేసి పెద్ద, పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా అటువంటి వారిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చోరీలకు యత్నించినా వెంటనే గుర్తించే సాంకేతిక వ్యవస్థ అందుబాటులో ఉందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో పోలీసుల పటిష్ట నిఘా ఉందని తెలిపారు. రోడ్లపై నైట్ బర్త్ డే పార్టీల పేరుతో హడావుడి చేస్తే ఊరుకోబోమని తెలిపారు.

# 58మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ పండగను నిర్వహించుకోవాలి

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

విజయనగరం,బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండగను మతసామరస్యానికి ప్రతీకగా కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో, శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముస్లిం సోదరులకు బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, మాట్లాడుతూ - బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ భక్తికి ప్రతీకని, పండగను ముస్లిం సోదరులు మతసామరస్యంను పాటిస్తూ, శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత పోలీసు అధికారులు ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని మసీదుల వద్దకు బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులు సందర్శించి, ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టే అవకాశం ఉన్నందున మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన మసీదులవద్ద డ్రోన్స్, సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషను పరిధిలోని మసీదులను కవర్ చేస్తూ పెట్రోలింగు నిర్వహించే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు, ఇతర వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగు చేసుకోవాలన్నారు. మతసామరస్యానికి ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ముస్లిం-హిందువుల మధ్య విద్వేషాలు

రెచ్చగొట్టే సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులు లేదా వస్తువులు కనబడితే సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు అందించాలనిప్రజలకు జిల్లా ఎస్పీ నకుల్ జిందల్ పిలుపునిచ్చారు. బక్రీద్ పండగ ప్రశాంతయుతంగా ముగిసే విధంగా భద్రత చర్యలు చేపట్టాలని, భద్రత ఏర్పాట్లను సంబంధిత డీఎస్పీలు, సిఐలు పర్యవేక్షించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు

# యోగాతో ఆరోగ్యం

బాపట్ల,యోగా వలన ఆరోగ్యం, మానసిక సమతుల్యత మెరుగుపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. యోగాంధ్ర లో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం నగరవనంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా అత్యంత ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ అని ఆయన తెలిపారు. యోగాను ఎన్నో సంవత్సరాల కిందట ఋషులు, పూర్వికులు రూపకల్పన చేశారని ఆయన అన్నారు. దయనందిన జీవితంలో మానవులందరూ యోగాను సాధన చేస్తే వారి శరీరం ఆరోగ్యంగా,మానసిక స్థితి సమతుల్యతతో అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇటువంటి యోగ ప్రక్రియను భారతదేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి పరిచయం చేస్తే బాగుంటుందని,ప్రపంచమంతా యోగ పట్ల ఆకర్షితులు అవ్వటానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం పనికి వస్తుందని భారత ప్రధాని నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి కి ప్రతిపాదించారని ఆయన తెలిపారు. అందుకు ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్

21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని ఆయన తెలిపారు. 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఆయన తెలిపారు. యోగ పట్ల అనేక దేశాలు ఆకర్షితులై వారు యోగాను చేసన్తూ వాటి ఫలాలను అనుభవిస్తున్నారని అన్నారు.

# జూన్ 07 నుండి 11 తేదీ వరకు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

తిరుపతి,తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు జూన్ 07 నుండి 11వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి.ఈ ఉత్సవాల్లో శ్రీ అలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తిప్పలు, సంసార దుఃఖాలు తొలగి, మోక్షం సిద్ధిస్తుంది. పద్మసరస్సులో బంగారు పద్మం నుండి ఆవిర్భవించిన అలమేలు మంగ జీవకోటికి మాతృమూర్తిగా మారి భవజలధిలో మునిగిపోకుండా రక్షించి, సర్వసౌఖ్యాలు ప్రసాదిస్తారని తెప్పోత్సవాల అంతరార్థం.జూన్ 07వ తేదీ మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు శ్రీ సుందరరాజస్వామి, చివరి మూడు రోజులు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారు.తెప్పోత్సవాల్లో భాగంగా జూన్ 07వ తేదీ రాత్రి 7.30 ? 8.30 గం.ల మధ్య శ్రీకృష్ణ స్వామివారు,జూన్ 08వ తేదీన శ్రీ సుందరరాజస్వామి వారు,జూన్ 09వ తేదీన శ్రీ పద్మావతీ అమ్మవారు నాలుగు మాడ వీధులలో విహరించనున్నారు.జూన్ 10వ తేదీ రాత్రి 8.30 ? 10.00 గం.ల మధ్య గజ వాహనంపై,11 తేదీ రాత్రి 8.30 ? 10.00 గం.ల వరకు గరుడ వాహనంపై అమ్మవారు భక్తులను ఆశీర్వదించనున్నారు.జూన్ 14న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

ఆర్జితసేవలు రద్దు :తెప్పోత్సవాల కారణంగా తిరుచానూరు అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్సేవను రద్దు చేశారు.ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

# పగడ్బందీగా ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు

**అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఏర్పాటు చేసిన డీఎస్సీ పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**

తిరుపతి,శుక్రవారం తిరుపతి పట్టణంలోని అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ వెంకటాపురం నందు ఉదయం 9. 30 గంటలకు ప్రారంభమైన డీఎస్సీ పరీక్షల నిర్వహణ సరళిని, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లాలో డీఎస్సీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు లను పరిశీలించి పలు సూచనలు చేశారు.. వేసవి ఎండల దృష్ట్యా డీఎస్సీ పరీక్షలు రాసే అభ్యర్థులు ఎటువంటి అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావులేకుండా పగడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని పరీక్షల నిర్వహణ సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ గారి వెంట జిల్లా విద్యాశాఖాధికారి కె వి యన్ కుమార్ ఉన్నారు.

# ఏపీలో తృప్తి క్యాంటీన్లు...

విశాఖపట్టణం, జూన్ 6 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. తొలుత నెల్లూరులో ప్రారంభించిన తృప్తి క్యాంటీన్లకు మంచి ఆదరణ, స్పందన వస్తోంది. నెల్లూరులో మొదటి తృప్తి క్యాంటీన్ను మే నెల 5న మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడలో మరో ఆరు క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా మహిళలు) సభ్యులకు ఉపాధి కల్పించడం కోసం ఈ క్యాంటీన్లను తీసుకొచ్చారు. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు నుంచి పెట్టుబడి నిధి కింద రుణాలు అందిస్తారు.. వాటితో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు.ఇప్పుడు విశాఖపట్నంలో 4, విజయవాడలో 2 తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు.. వీటికి కావాల్సిన కంటెయినర్లు, మిగిలిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు దాదాపు రూ.13.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. నగరపాలక సంస్థ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ క్యాంటీన్లు పెట్టుకోవచ్చు. స్థలానికి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు.. విద్యుత్ సరఫరా కూడా ఉచితంగా అందిస్తారు. ఈ క్యాంటీన్లు విజయవంతం అయితే మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు అధికారులు.వీటితో పాటుగా ఈ ఏడాది మార్చి 8 నుంచి జూన్ 8 మధ్య కర్నూలులో 10, ఆదోనిలో 2, ఎమ్మిగనూరులో 1 తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నంద్యాల జిల్లాలో కూడా మరో 10 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు. ఈ తృప్తి క్యాంటీన్లను నడిపేందుకు స్వయం సహాయక సంఘాల నుంచి ఒక్కో యూనిట్కు నలుగురు మహిళా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రభుత్వం 20 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో కంటెయినర్ను అందిస్తుంది. అలాగే క్యాంటీన్లో అందించే వంటకాలు, నిర్వహణపై శిక్షణ అందిస్తారు. అలాగే పర్యావరణానికి మేలు చేసేలా వంట చేయడానికి ఎలక్ట్రిక్ పరికరాలు.. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పవర్ను కూడా ఉపయోగిస్తారు.ఈ తృప్తి క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటాయి. అలాగే అనుభవజ్ఞులైన చెఫ్లు ఉంటారు.. అధికారులు ఎప్పటికప్పుడు అక్కడ అందించే ఫుడ్ను తనిఖీ చేస్తారు.. అవసరమైన సూచనలు చేస్తారు. ప్రజలకు సంతృప్తికరమైన భోజనం అందించి.. వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీన్లను సమర్థంగా నడిపిస్తారు. ఈ క్యాంటీన్లు నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరలో ఏర్పాటు చేస్తారు. ఇవి 24 గంటలు పనిచేస్తాయి. మొత్తం మీద తృప్తి క్యాంటీన్లలో రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటుంది.. విశాఖపట్నం, విజయవాడవాసులకు పండగే అని చెప్పాలి.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

కాకినాడ,జిల్లాలోని ముస్లిం సోదర, సోదరిమణులకు, ముస్లిం పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసిన తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ పండగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు, సోలార్ కెమెరాలు, డ్రోన్లతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు.మత పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి జిల్లాలో మతసామరస్యాన్ని కాపాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాల నడుమ ముస్లిం సోదర సోదరీమణులు వారి కుటుంబ సభ్యులతో బక్రీద్ పండుగ జరుపుకోవాలి. మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా కఠిన చర్యలు వుంటాయని హెచ్చరించారు.జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో హైకోర్టు ఆదేశాలు, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి ఆంధ్రప్రదేశ్ గోవధ నిర్మూలన ఉ జంతుసంరక్షణ చట్టం- 1977, జంతు రవాణా నిబంధల చట్టం - 1978, జంతు రవాణా (సవరణ) నిబంధనలు-2001 ఉ జంతువధశాలలు నిబంధనలు - 2001 ప్రకారం చర్యలు తీసుకునేలా ఆయా నోడల్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామన్నారు.గోవధ, పశువుల అక్రమ రవాణా పై ఏదైనా సమాచారం ఉన్నచో డయల్ -112 నంబర్ కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు.

# మత్తుపై పోలీస్ నిఘా

**డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం**

**గంజాయి ఇతర డ్రగ్స్ ను సమష్టి కృషితో పారద్రోలుదాం**

గుంటూరు,మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహనలో భాగంగా శుక్రవారం గుంటూరు బీఆర్ స్టేడియం నుండి హాఫ్ మారథాన్ కార్యక్రమం గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈస్ట్ డీఎస్పీ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో గంజాయి, డ్రగ్స్ సమాచారాన్ని 1972 నెంబరుకు తెలియజేయాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. తూర్పు సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిఅ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ గుంటూరు సి.ఐ వెంకట ప్రసాద్, ఓల్డ్ గుంటూరు ఎస్ఐ ప్రసాద్, రెహమాన్,వెంకటేశ్వర్లు ప్రజలు పాల్గొని డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## రాష్ట్రవ్యాప్తంగా నాలుగు కోట్ల మొక్కలు నాటడమే ముఖ్యమంత్రి లక్ష్యం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్




తాడేపల్లిగూడెం,జూన్ 6 పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనకు ప్రజలు ముందుకు రావాలని రాష్ట్ర తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం తాడేపల్లిగూడెం ఉమర్ అలీషా ఆదేశాల మేరకు ఆర్టిసి డిపో దగ్గర నుండి ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలలో భాగంగా నా..మొక్క నా..శ్వాస కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పర్యావరణ ప్రేమికులు కలిసి తాడేపల్లిగూడెం మెయిన్ రోడ్డు ఆర్టీసీ డిపో దగ్గర నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు మనిషికి ఊపిరి పోసి దైవంతో సమానం అన్న ఉమర్ ఆలీషా ఆదేశాల మేరకు నేడు మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. నేడు వాతావరణ మార్పులతో భగభగ మండే సూర్యుని వేడికి ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న సమయంలో ఈ మొక్కలు నాటే కార్యక్రమం రాబోవు తరాల వారికి ఊపిరి పోస్తాయని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ,పుల్లా బాబి, అడబాల నాగ వెంకటరత్నం, కరిబండి రామకృష్ణ, బడుగు చంద్రశేఖర్, గట్టి మాణిక్యాలరావు,పాలూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## శివారు గ్రామాలకు కూడా శుద్ధమైన నీరును అందిస్తాం

### రాయలంలో క్లోరినేషన్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం జూన్ 06 భీమవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి శివారు ప్రాంతాలకు కూడా శుద్ధమైన మంచినీటిని అందిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం రాయలం గ్రామంలో నూతనంగా నిర్మించిన క్లోరినేషన్ ప్లాంట్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. పిడబ్ల్యూఎస్ స్కిం 2 కింద సుమారు రూ 6 లక్షల వ్యయంతో రాష్ట్రంలోనే మొదటి క్లోరినేషన్ ప్లాంట్ ను రాయలంలో ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. మొదటి విడతగా భీమవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లోను ఈ క్లోరినేషన్ ప్లాంట్ ను ప్రారంభిస్తామని అన్నారు. మోడరన్ నియోజకవర్గంగా భీమవరాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో రాయలం గ్రామస్థులు, కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కరుటూరి రాధమ్మ అకాల మృతి

ఆచంట: మే 6,ఆచంట వేమవరం గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా మహిళా సంఘం, ఐద్వా నాయకురాలు కామ్రేడ్ కరుటూరి రాధమ్మ (85) గురువారం మధ్యాహ్నం అకాల మృతి చెందారు. ఈమెకి కుమార్తె అరుణ ఉన్నారు. ఈమె అకాల మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్, మండల కార్యదర్శి పి మోహన్ రావు, శాఖ కార్యదర్శి గుత్తుల రంగారావు, నాయకులు కొండేటి సత్యనారాయణ, సిర్రా విఘ్నేశ్వరుడు, సిర్రా నరసింహమూర్తి , అల్లుడు సత్యనారాయణ ఆమె మృతదేహంపై సిపిఎం జెండాను కప్పి పార్థివదేహానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈమె అంత్యక్రియలు శుక్రవారం ఉదయం ఏడు గంటలకు ఆచంటలో చెమ్మచెరువు రోడ్ లో ఉన్న కైలాసగిరిలో నిర్వహించినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. రాధమ్మ అకాల మృతి పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్వి గోపాలన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి చెట్టు రామాంజనేయులు ,రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, బి బలరాం తదితరులు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



# రాత్రి పగలు పనులు జరగాలి

### రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం త్వరితగతిన ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం(విజయ సారథి):రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కోసం రాత్రి పగలు పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వర్చువల్



విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనుండగా, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవం కోసం అన్ని రకాల పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. గార్డెన్ డిజైన్ నాణ్యతగా చేయాలని, అందులో డ్రిప్ ఇరిగేషన్ పెట్టాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్ లో గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం చకచకా పెయింటింగ్, కలర్ కోడింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. భవనం లోపల మధ్యలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని, చూసేందుకు మంచిగా కనిపించాలన్నారు. భవనంలో అవసరం లేని మెటీరియ్ల్ ని తొలగించాలని, ప్లంబింగ్ చేయాలని, టాయ్ లెట్స్ లోపల కూడా పెయింటింగ్ పూర్తి అవ్వాల న్నారు. ప్రతి గదికి అదనపు లైట్స్ ఏర్పాటు చేసి రాత్రిపూట కూడా పని చేయించాలన్నారు. చిన్నచిన్న ఫర్నిచర్ మరమ్మతులు చేయించాలని, అనవసరమైన ఖర్చు చేయ ంరాదని, ఉపయోగపడే వస్తువులను ఉపయోగిం చుకోవాలన రు. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ, ప్లంబింగ్, క్లీనింగ్ పూర్తిచేయాలని, గ్రౌండ్ ఫ్లోర్ బయట కూడా పెయింటింగ్ చేయి ంచాలన్నారు. అవసరమైన ఏఈలను నియమించి పనులను పూర్తి చేయా లని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, ఆర్.అండ్.బి డిఈలు బాల కాటమయ్య, పద్మనాభ రెడ్డి, ఏఈలు కోటేశ్వర్ రెడ్డి, వై.కావ్య, ఎం.కావ్య, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

### పరిశ్రమలకు వివిధ రాయితీల కింద16 యూనిట్ లకు రూ. 31.85 లక్షలు మంజూరు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ 65 దరఖాస్తులు అందగా సింగిల్ డిస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 53 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న 12 దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలోగా తగిన పరిష్కారం అందించాలని పర్యావరణ, ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు



సంబంధించి పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ విద్యుత్తు, సేల్ టాక్స్ తదితర రైతుల క్రింద జిల్లాలో ఉత్పాదన సేవా రంగంలోని 16 యూనిట్లకు 31.85 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, రవాణాశాఖ అధికారి ఐశ్వర్య రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# "వేసవి విజ్ఞాన శిబిరం"

### విద్యార్థులు సామాజిక స్పృహ,సేవాగుణం పెంపొందించుకోవాలి

### ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 ప్రారంభమైనజూన్ 6 వరకు

### వేసవి విజ్ఞాన శిబిరం ముగింపులో వక్తలు పిలుపు




మదనపల్లె(విజయ సారథి):విద్యార్థులు చదువుతోపాటు సామాజిక స్పృహ,సేవాగుణం పెంపొందించుకోవాలని వక్తలు పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి ప్రధాన శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరం అట్టహాసంగా ముగిసింది.గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వై.ఎన్.మునిరత్నం,కామకోటి ప్రసాద రావు,డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు,టీఎన్ఏ కృష్ణమూర్తి,యుగంధరాచారి,అధ్యాపకుడు కృష్ణమూర్తి,ప్రసాద్ శర్మ,మదన్ మోహన్,డాక్టర్.జీవీఎస్ బాబు,అధ్యాపకురాలు మోహనవల్లి,కవితా రాణి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్.జి.వి. యస్.బాబు మాట్లాడుతూ విద్యార్థులుపుస్తక పఠనం వలన పిల్లలలో సృజనాత్మక శక్తి, ఆలోచన శక్తి, ఊహ శక్తి పెరుగుతుంది.తమకు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ముఖ్యంగా సెలవులు వచ్చినప్పుడు వాటిని వృధా చేసుకోకుండా గ్రంథాలయ పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు.చిన్నతనం నుండే సేవా కార్యక్రమాలను,దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు.అదేవిధంగా సమాజంలో మర్యాదపూర్వకంగా నడుచుకొని,పెద్దలను గౌరవించాలన్నారు.చిన్నారులు పుట్టినరోజు వేడుకలను నిరాడం బరంగా జరుపుకొని అందుకు వెచ్చించే ఖర్చును సమాజ సేవకు వినియోగించాలన్నారు.ప్రతి పుట్టినరోజుకు ఒక మొక్కను నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాల న్నారు.వేప,జామ,వ ామిడి చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు.ఇందులో భాగంగా వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు ప్రశంసా పత్రాలు అంద జేశారు.అనంతరం గ్రంథాలయ అధికారిణి ఆర్.వ సంతకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం జూన్ 6 అనగా నేటితో ముగిసిందన్నారు.ఈ విజ్ఞాన శిబిరాన్ని జయప్రదం చేసిన ఉపాధ్యాయుల ం,విద్యా ర్థులు,అతి థులకు పేరుపేరు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామ న్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ గ్రంథాలయ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## గోవధ నిషేధం చట్టరీత్యా నేరం

### గోవధ నిషేధ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం జూన్ 06 బక్రీద్ పర్వదినాలలో ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధమని, చట్టరీత్య నేరమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోవధ నిషేధ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు జంతు సంరక్షణ చట్టం 1977 ప్రకారం రాష్ట్రంలో ఆవులను వధించుట నిషేధించడమైనదని, ఆవు దుడులు, పెయ్యలు వధించుట చట్టరీత్య నేరమన్నారు. జంతువులను అక్రమ రవాణా చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసుశాఖ, రెవెన్యు శాఖ, పశుసంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, రవాణా శాఖ మరియు మార్కెటింగ్ శాఖ వారి డివిజన్ స్థాయి, మండల కమిటీలు అప్రమత్తంగా ఉండి ఆవులు ,ఒంటెలు, దూడలు మరియు పెయ్యలు అక్రమముగా జంతు వధకు రవాణా కాకుండా మరియు జంతు వధ జరగకుండా చూడాలని అన్నారు. చట్టాలను ఉల్లంగించిన వారిపై పోలీసు కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు మురళీకృష్ణ, సుధీర్ బాబు, పుండరీ బాబు, జెడ్పీటీసీ గుండా జయప్రకాష్, ఎంపీటీసీ తాతపూడి రాంబాబు, చల్లా రాము, రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీముఖంద 1 గ్రామ్ గోల్డ్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం జూన్ 06 భీమవరం ఛాంబర్ అఫ్ కామర్స్ రోడ్డులో నూతన శ్రీముఖంద 1 గ్రామ్ గోల్డ్ షోరూంను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వన్ గ్రామ్ గోల్డ్? కు ఎంతో క్రేజ్ పెరుగుతుందని, బంగారు నగలకు దీటుగా వన్ గ్రామ్ గోల్డ్ లో సైతం అన్ని రకాల ఆభరణాలు అందుబాటులోకి వస్తున్నాయని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. నిర్వాహకులు సిహెచ్ కిషోర్, వి రంజిత్ మాట్లాడుతూ వన్ గ్రామ్ గోల్డ్ కు ఎంతో ఆదరణ పెరుగుతుందని, తక్కువ బడ్జెట్ లోనే బంగారు ఆభరణాలను కొనుగోలు చేసేందుకు ఇదొక మంచి మార్గమని అన్నారు. మావద్ద చిన్నపిల్లల ఐటమ్ కానించి పెద్దవారు వేసుకునే ఆభరణాల వరకు అన్ని వస్తువులు తక్కువ ధరలకే మా షాప్ కు ప్రతి ఒక్కరు విచ్చేసి మా దగ్గర ఉన్న ఆభరణాలు కొనుగోలు చేయవలసిందిగా కోరారు వన్ గ్రామ్ గోల్డ్ అంటే బంగారానికి దీటుగా ఉంటుందని బంగారు ఆభరణం ధరించిన వారికి ఎంత ఆనందంగా ఉ ంటుందో అదే విధంగా వన్ గ్రామ్ గోల్డ్ కూడా ఉంటుందని.ఒక మంచి ఎంపిక అని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, షోరూం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతం తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 8 లక్షలు రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం,జూన్6 పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం , మండలం కుంచన పల్లి గ్రామానికి చెందిన రాపాక అచ్చయ్య బాబు అనే వ్యక్తి విద్యుత్ ఘాతం తో మృతి చెందడంతో అచ్చయ్య కుటుంబ సభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో బొలిశెట్టి రాజేష్, తోట రాజా మిత్ర బృందం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యు లు బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా రూ 8.లక్షల రూపాయల నగదును అచ్చయ్య బాబు కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని, ఆ కుటుంబ సభ్యులలో ఒకరికి పురపాలక సంఘంలో ఉపాధి కల్పిస్తామని భరోసానిచ్చారు ఈ కార్యక్రమంలో తోట రాజా, కాళ్ల గోపికృష్ణ, ,కోట శ్రీరామ్, సోమా శంకర్రావు, రామకురి గణేష్ , ఎం కిరణ్ సోమా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com